

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 25 సెప్టెంబర్ 2025 | ■ 12 పేజీలు




- ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలిగించే వరకు పోరు ఆగదని ఇంద్రవెల్లి అమరుల సాక్షిగా ప్రతిన
- ఇంద్రవెల్లిలో కదం తొక్కిన ఆదివాసులు
- ఎస్టీ జాబితాపై ఆదివాసీల ఉద్యమం
- ఇంద్రవెల్లి మార్కెట్ యార్డులో భారీ బహిరంగ సభ
- ఇంద్రవెల్లి భారీ ర్యాలీ
- పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆదివాసీలు

వివరాలు12లో..





# తుడుం మోగించిన అడవి బిడ్డలు..!

అడవి బిడ్డలు తుడుం మోగించారు.ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలిగించే పోరు ఆగదని ఇంద్రవెల్లి అమ రుల సాక్షిగా ప్రతిన బూనారు. బుధవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలో లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలన్న డిమాండ్‌తో ర్యాలీ సభ నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి అమర వీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అమర వీరుల స్తూపా నికి నివాళులు అర్పించారు. అంతకముందు సిరికొండ మండలం నుండి ఇంద్రవెల్లి వరకు ఆదివాసీలు ర్యాలీ నిర్వహించారు.అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కోట్నక్ విజయ్ మాట్లాడారు.లంబాడాలు దొడ్డి దారిన ఎస్టీ జాబితాలో చేరారని పేర్కొన్నారు. ఆదివాసీలకు రాజ్యాంగ బద్దంగా అందాల్సిన వాటాను దక్కనీవ్వడం లేదన్నారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని డిమాండ్ చేశారు.తుడుం దెబ్బ ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, 1976 అనంతరం లంబాడీలు అప్పటి ప్రభుత్వాలను మోసం చేసి ఎస్టీ జాబితాలో చేరారన్నారు.



12

### కుమ్రం భీం వర్ధంతిని

# విజయవంతం చేయాలి

**జోడేఘాట్‌లో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు**

జోడేఘాట్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)

జల్.. జంగల్.. జమీన్‌పై హక్కుల కోసం నిజాం ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలిచి సాయుధ పోరాటంలో వీర మరణం పొందిన గోండు వీరుడు కుమ్రం భీం వర్ధంతిని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పిలుపునిచ్చారు. జోడేఘాట్‌లో అక్టోబర్ 7న నిర్వహించనున్న కుమ్రం భీం వర్ధంతి ఏర్పాట్లను పరిశీలించారు.

### చంద్రగంట అవతారంలో

# సరస్వతీ అమ్మవారు

**మళ్లీ ఉప్పొంగిన గోదావరి**

బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారి పుణ్యక్షేత్రంలో శరదీయ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మూడవ రోజు బుధవారం చంద్రగంట అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.






6

# క్వింటాలుకు రూ.7,521 మద్దతు ధర

- పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా ఏర్పాట్లు
- 'కపాస్ కిసాన్' యాప్‌పై అవగాహన కల్పించాలి
- సన్నాహక సమావేశంలో కలెక్టర్ దిశానిర్దేశం
- పత్తి కొనుగోలు ప్రక్రియపై కలెక్టర్, ఎస్పీ సమీక్ష

పత్తిని అమ్ముకునే రైతులందరికీ 'కపాస్ కిసాన్ యాప్'పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. పత్తి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.'కపాస్ కిసాన్' మొబైల్ యాప్ డౌన్‌లోడ్, పత్తి కొనుగోలు కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. బుధవారం సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి కలెక్టర్, ఎస్పీలు పలు సూచనలు చేశారు. 2025- 26 సంవత్సరంకు సంబంధించిన పత్తి కొనుగోలు కార్యాచరణ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయుటకు కార్యాచరణ ప్రణాళిక పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 'కపాస్ కిసాన్' మొబైల్ యాప్ ద్వారా పత్తి రైతులకు సులభమైన విక్రయ ప్రక్రియ అని అన్నారు.

# అధిక తేమ పంటలకు చేటు

- తక్షణమే జాగ్రత్తలు పాటిస్తే మేలు
- తెగుళ్లు ఆశిస్తే సస్యరక్షణ చర్యలు పాటించాలి..
- రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు





**ముథోల్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పంటచేలల్లో నీరు నిలిచింది. నీరు ఎక్కువైతే తేమ ఏర్పడి పంటలకు నష్టం వాటిల్లనుంది. అధిక తేమతో పంటలు నష్టపోకుండా ఉండాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. వర్షాలకు పత్తి చేనులో నీరు నిలిస్తే వెంటనే కాలువలు తీసి నీటిని బయటకు పంపించాలి. వర్షాలు తగ్గిన వెంటనే భూమిలో తేమను తగ్గించు కోవడానికి అంతర సేద్యం చేయాలి. బురద పదనులో ఎకరాకు 25 కిలోల యూరియా 10 కిలోల పొటాష్నచ్చే ఎరువులను వేసుకోవాలి. అలాగే ఎకరానికి సీ ఓసీ 3 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఒకరోజు తర్వాత కిలో స్వర్ణపాల్ను 150 లీటర్ల నీటికి కలిపి ఎకరానికి పిచికారీ చేయాలి. పంటను వేరుకుళ్లు తెగులు ఆశిస్తే 3 గ్రాముల ఆక్సిక్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్ను లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్లలో తడపాలి. మొక్కజొన్న అధిక తేమను తట్టుకోలేదు. సాధ్యమైనంత త్వరగా అంతరకృషి చేసుకోవాలి. ఎకరాకు 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువును మొక్కల మొదళ్ల దగ్గర వేసుకోవాలి. కాండం తొలిచే పురుగు ఉంటే కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఎకరానికి 3 కిలోలు ఆకు సుడుల్లో వేయాలి. పెసర, మినుము పైర్లకు అధిక తేమతో పేనుబంక, లద్దె పురుగు ఆశించే అవకాశం ఉంది. ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఆకుమచ్చ తెగులు నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. మిరప చేనులో నీరు నిలిస్తే వెంటనే నీటిని కాలు వల ద్వారా తొలగించాలి. నారుకుళ్లు తెగులు ఆశిస్తే సస్యర క్షణ చర్యలు చేపట్టాలి. 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ లేదా రెండు గ్రాముల రిడోమిల్ లీటరు నీటికి కలిపి వారంలో రెండు నుంచి మూడుసార్లు పిచికారీ చేయాలి. ఇలాంటి జాగ్రత్తలు పాటిస్తే అధిక తేమ నుంచి పంటలను కాపాడుకోవచ్చు.

# పాలగోరి ఆక్రమణదారులందరూ భూములున్నవారే

- మరో 20 మందిపై కేసులు నమోదు చేస్తాం
- ఒక్కొక్కరికి 5 నుంచి 20 ఎకరాల భూమి ఉంది..
- అసలు వారు పాలగోరికి చెందిన వారు కాదు
- జన్నారం ఎఫ్‌డీఓ ఎం. రామ్మోహన్



**జన్నారం, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
పాలగోరి భూ ఆక్రమణదారులందరూ భూములున్నవారేనని జన్నారం ఎఫ్‌డిఓ రామ్మోహన్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల పాలగోరి అడవుల్లో చెట్లను నరికిన 26 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపగా వారి ఆధార్ చిరునామా ప్రకారం విచారించిన అటవీశాఖ అధికారులకు విస్తుపోయే నిజాలు బయట పడ్డాయి. ఎవరైతే చెట్లను నరికిన వ్యక్తులు ఉన్నారో వారందరికీ ప్రభుత్వం తరుపున లబ్దిపొందిన లావన్ పట్టా భూమి ఒక్కరికి 5 ఎకరాల నుంచి 20 ఎకరాల వరకు ఉన్నట్టు అటవీ అధికారులు ఆధారాలతో నిరూపించారు. అసలు ఈ వ్యక్తులు పాలగోరి వాసులే కాదని అంతా ఇతర ప్రాంతానికి చెందినవారిగా గుర్తించారు. ఇంకా ఇరవై మందికిపైగా ఉన్నారని వారిపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎఫ్‌డీవో రామ్మోహన్ అన్నారు. అసలు పోడు అంటే ఒకేచోట స్థిరంగా చేసుకునేది కాదని ఒకచోట నుండి మరోచోట అటవీ ప్రాంతానికి మారుతూ జీవనం సాగించే ప్రక్రియ అని మొదట ప్రారంభించిన వద్దకు మళ్ళీ చేరుకునే సమయం దాదాపు 40 సంవత్సరాల సమయం పడుతుందని 40 సంవత్సరాలలో మొదట చేసిన పోడు భూమిలో మళ్లీ వృక్షాలు తయారవుతాయని అలాంటి పద్ధతి వల్ల అటవీ సంపదకు ఎలాంటి నష్టం వాటిల్లదని ఆయన అన్నారు. ఇప్పుడున్న చట్టాల ప్రకారం అలా చేసుకునే అవకాశం కూడా లేదని ఆయన సూచించారు పాలగోరిలో అలజడి సృష్టిస్తున్న వారందరికీ ప్రభుత్వం తరపున లబ్ధి పొందిన భూములు ఉన్నాయని వాటిపై ఆధారాలు సేకరించామని ఆధారాలతో సహా కలెక్టర్‌కు నివేదికను సమర్పిస్తామని ఆయన తెలిపారు. అటవీ సంపదను అన్యాక్రాంతం చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.



## మెరుగైన వైద్యం అందించాలి

### ఐటీడీఏ పీవో కుష్బుగుప్తా

**ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
గర్భిణీ స్త్రీలకు మేరుగైన వైద్యం అందించాలని ఐటీడీఏ పీవో కుష్బుగుప్తా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు పరిశీలించారు. క్యాంప్‌లో గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు అందుతున్న వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలతో మాట్లాడి మంచి పోషకాహారం తీసుకోవాలని, అంగన్వాడీ ద్వారా అందిస్తున్న గుడ్లు, పాలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణీ, బాలింత స్త్రీలకు, చిన్న పిల్లలకు మేరుగైన వైద్యం అందించాల న్నారు. ఆస్పత్రిలో శుద్ధ జలం సమస్య ఉందని సిబ్బంది పీవో దృష్టికి తీసుకెళ్లగా శుద్ధ జలం ప్లాంట్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ అధనపు వైద్యాధికారి కుడ్మెత మనోహర్, వైద్యాధికారులు పూజిత, శ్వేత, సిద్ధార్థ, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో కాలం చెల్లిన పల్లిపట్టి

**వాంకిడి, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం కారణంగా కాలం చెల్లిన సరుకులు సరఫరా అవుతున్నాయి. బుధవారం మండలంలోని ఖీర్డి అంగన్వాడీ కేంద్రంలో కాలం చెల్లిన పల్లిపట్టిలను చిన్నారులకు ఇచ్చారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ.. ఆరోగ్య సంరక్షణ కోసం వారికి అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేసిన అంగన్వాడీ కేంద్రాల్లో కాలం చెల్లిన సరుకులు పంపిణీ చేయడం.. అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## గుల్ఫాం అలవాటు ఉన్నవారు గల్ఫ్ దేశాలకు రావద్దు



**ముథోల్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
కల్తీ కల్లు సేవించే అలవాటు ఉన్నవారు దయచేసి గల్ఫ్ దేశాలకు రావద్దని కేవైసీఎస్ గల్ఫ్ దేశాల శాఖ వ్యవస్థాపకుడు పెద్ది రవికుమార్ వీడియో సందేశం ద్వారా వేడుకుంటున్నారు. ఆ అలవాటు ఉన్నవారు తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలకు చెందిన చాలా మంది ఇక్కడికి వచ్చిన తర్వాత కల్తీ కల్లు లభించకపోవడంతో మతిస్థిమితం కోల్పోయి పిచ్చిగా వ్యవహరిస్తూ రోడ్ల పై తిరుగుతూ తప్పిపోతున్నారని అన్నారు. భవిష్యత్తు పై కొండంత ఆశతో అప్పులు చేసి గల్ఫ్ దేశాలకు వచ్చి తప్పిపోయి రోడ్ల పై తిరుగుతూ కుటుంబ సభ్యులను ఇబ్బందులు పెట్టవద్దని హితవు పలికారు. అలాంటి వారి ఆచూకీ కనుగొనేందుకు కేవైసీఎస్ గల్ఫ్ దేశాల శాఖ ఆధ్వర్యంలో తీవ్రంగా శ్రమిస్తూ చాలామందిని వారి కుటుంబ సభ్యులకు చేర్చుతున్నారన్నారు. అలాంటి సంఘటనలు నిత్యం పదుల సంఖ్యలో తమ దృష్టికి వస్తున్నాయన్నారు. డిచ్‌పల్లి, మోపాల్, మిట్టపల్లి, ముప్కాల్, నిర్మల్, జగిత్యాల తదితర ప్రాంతాలకు చెందిన వారే అధికంగా కల్తీ కల్లు ప్రభావం వల్ల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తప్పని పరిస్థితుల్లో గల్ఫ్ దేశాలకు రావాలనుకునే వారు నాలుగు నెలల ముందుగానే కల్తీ కల్లు సేవించే అలవాటు పూర్తిగా మానుకోవాలని సూచించారు. ఆ తర్వాత వైద్యుని వద్దకు వెళ్లి అన్ని రకాల పరీక్షలు చేయించుకున్న తర్వాత మానసికంగా పూర్తిగా ఫిట్‌గా ఉంటేనే గల్ఫ్ దేశాలకు రావాలని అన్నారు. తొందరపడి చాలామంది ఇక్కడికి వచ్చి చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయని దీనితో కుటుంబాలు పెద్దదిక్కును కోల్పోయి రోడ్డున పడాల్సి వస్తోందని అన్ని రకాలుగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని శ్రేయస్సు కోరే సోదరునిగా చెబుతున్నట్లు తెలిపారు.

## అభివృద్ధి పనులపై సమావేశం

**బెజ్జూర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
బెజ్జూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీఓ గౌరీ శంకర్ గ్రామ పంచాయతీలలో చేపడుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామపంచాయతీలలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం బిల్లుల చెల్లింపులు, శానిటేషన్, తాగునీరు సరఫరా, విద్యుత్ దీపాల ఏర్పాటు తదితర అంశాలపై సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్టీసీ ప్రయాణికులకు దసరా బంపర్ ఆఫర్

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ ప్రయాణికులకు ప్రత్యేక లక్కీ డ్రా స్కీమ్ నిర్వహించనున్నట్లు డీపో మేనేజర్ కే.వీ.రాజశేఖర్ తెలిపారు. 27 నుంచి అక్టో బర్ 6 వరకు ఈ స్కీమ్‌లో సూపర్ లగ్జరీ, లహరి బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు మాత్రమే ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఆ బస్సుల్లో ప్రయాణం చేసిన తర్వాత టికెట్ వెనుక భాగంలో పేరు, చిరునామా, మొబైల్ నంబర్ రాసి, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ బస్టాండ్‌లలో లక్కీ డ్రా బాక్సుల్లో వేయాలని.. అక్టోబర్ 8న లక్కీడ్రా లబ్దిదారులను ఎంపిక చేసి మొదటి బహుమతి రూ.25 వేలు, 2వ బహుమతి రూ. 15 వేలు, 3వ బహుమతి రూ.10 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు.





## మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు
# మరింత వేగవంతం చేయాలి

**పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించడం కోసం వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం హాజీపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారి 63 నిర్మాణంలో భాగంగా భూసేకరణ కార్యక్రమానికి సంబంధించి అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వివిధ రకాల ధ్రువపత్రాల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా ధ్రువ పత్రాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ డి.ఈ. సజ్జత్ భాషా, ఈ.ఈ. లక్ష్మీనారాయణ, ఎ.ఈ.ఈ. అనూష, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## ప్రైవేట్ హెయిర్ బస్
# డ్రైవర్లకు వెయిటేజ్ ఇవ్వాలి

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)** ఆర్టీసీలో ఇటీవల విడుదల చేసిన డ్రైవర్లు, శ్రామికులు, ఇతర కేటగిరీల ఉద్యోగ నోటిఫికేషన్లపై ప్రైవేట్ హెయిర్ బస్ డ్రైవర్లు, ఔట్సోర్సింగ్ సిబ్బందికి 30 శాతం వెయిటేజ్ ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి. దివాకర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దివాకర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో సేవలు అందిస్తూ సంస్థను లాభదాయకంగా మార్చడంలో ప్రైవేట్ డ్రైవర్లు, ఔట్సోర్సింగ్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రభుత్వ శాఖల్లో వేటేజ్ మార్కులు ఇచ్చిన విధంగా, 30% వెయిటేజ్ ఇవ్వాలన్నారు.

## ప్లాస్టిక్ కవర్‌లు విక్రయించొద్దు

**ఖానాపూర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని పలు కిరాణా, వ్యాపార సముదాయాల్లో మున్సిపల్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించి, వ్యాపారులకు జరిమానా విధించారు.

# విదేశీ విద్యా నిధి కోసం దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)** 2025 - 26 సంవత్సరానికి గాను విదేశీ విద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుతున్న అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. యు.ఎస్.ఎ., యు.కె., ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, ప్రొఫెషనల్ కోర్సులలో చదవాలనుకునే షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు నవంబర్ 19వ తేదీలోగా ఆన్ లైన్‌లో www.telangana.epass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులముల వారై ఉండాలని, వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని, పి. జి. చదవడానికి గ్రాడ్యుయేషన్ లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, టి.ఓ.ఈ.ఎఫ్.ఎల్./ఐ.ఈ.ఎల్. టి.ఎస్./జి.ఆర్.ఈ./ జి.ఎం.ఎ.టి. ఎక్కువ శాతం అర్హత, పాస్ పోర్ట్, వీసా కలిగి ఉండాలని, విదేశీ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొంది ఉండాలని, ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# ఇందారం ఉపాధ్యాయుడికి సన్మానం

**ఇందారం, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన మన బతుకమ్మ అనే అంశంపై కవితా గానం చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందారం ఉపాధ్యాయులు, కవి గోపగాని రవీందర్ సత్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ బతుకమ్మ మీద 'బతుకు పూల జాతర' అంటూ రాసిన ఆయన కవిత అందరినీ ఆకట్టుకున్నది. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలా చారి, బీసీ కమిషన్ తొలి చైర్మన్ బి ఎస్ రాములు ఆయనను ఘనంగా సత్కరించారు. గతంలో రవీందర్ రాసిన పలు పుస్తకాలకు పురస్కారాలు అవార్డులను అందుకున్నారు.





## కాంగ్రెస్, బీజేపీ నాయకుల
# యూరియా దందా

**బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్**

**బెజ్జూర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు యూరియా దందా చేస్తూ రైతులకు అందకుండా బ్లాక్‌లో అమ్ముకుంటూ దోచుకుంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.270కి దొరికే యూరియా రూ.1000లకు అమ్ముతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యే గన్‌మెన్‌లు తుపాకులు చూపెట్టి లారీల కొద్ది యూరియా మాయం చేస్తున్నారన్నారు. ఇటీవల కౌటాల మండలం బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అనుచరులు లారీ యూరియాను దారి మళ్లించారని ఆరోపించారు. ఈ విషయంలో జిల్లా వ్యవసాయాధికారి కూడా సస్పెండ్ అయ్యారని తెలిపారు. గతంలో కేసీఆర్ పాలనలో యూరియా కోసం ఇంత దారుణంగా రైతులు బాధపడలేదని చెప్పారు. రైతులకు ఏనాడు కష్టం రానివ్వ లేదని గుర్తు చేశారు. ఆయన వెంట నాయకులు హర్షద్ హుస్సేన్, సారయ్య, తిరుపతి, ఖాజా, బాబురావు, మోహన్, దేవయ్య తదితరులు ఉన్నారు.

**బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం...**

సిర్పూర్(టి) మండల కేంద్రంలోని బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు బుధవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# శ్రీనివాస్‌కు ఓయూ నుంచి డాక్టరేట్

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)** ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగం నుంచి డాక్టర్ రామ్ షెఫర్డ్ పర్యవేక్షణలో 'నాలెడ్జ్ అండ్ ప్లాన్స్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ ఏ కంపరేటివ్ స్టడీ ఆఫ్ కన్జర్వేటివ్ అండ్ ఇంటెన్సివ్ ఫార్మర్స్ ఆఫ్ కొమరం భీం ఆసిఫాబాద్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకుగాను శ్రీనివాస్ కత్తెరసాలకు ఓయూ పరీక్షల విభాగం డాక్టరేటును ప్రకటించింది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం 'తలోడి' గ్రామం వ్యవసాయ కుటుంబానికి చెందిన కత్తెరసాల దేవయ్య, దేవమ్మల కుమారుడు శ్రీనివాస్. నేడు వ్యవసాయ రంగంలో ఆధునిక పోకడలు, రసాయనిక ఎరువులు, మందులు వాడటం వల్ల భూమి ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు ప్రకృతి ఏ విధంగా నష్టపోతుంది... దీంతో ఆహార భద్రతకు ఏర్పడబోయే ప్రమాదం గురించి తన పరిశోధన ద్వారా శ్రీనివాస్ కత్తెరసాల వివరించడం జరిగింది. తన పరిశోధనను ఆధారం చేసుకుని 9 పరిశోధన పత్రాలను(రీసెర్చ్ ఆర్టికల్స్) జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాతి చెందిన స్కోపస్, వెబ్ ఆఫ్ సైన్స్, క్యాబి, అగ్రికోలా, సార్క్ వంటివి ప్రచురించడం జరిగింది. ఒక పీహెచ్డీ సిద్ధాంత గ్రంథాన్ని బేస్ చేసుకుని 9 రీసెర్చ్ పేపర్లను పబ్లిష్ చేయడం గమనార్హం. ఇప్పటికైనా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, రైతులు, వ్యాపారులు సాగు భూమిని కాపాడుకునేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందని పరిశోధకులు శ్రీనివాస్ చెబుతున్నారు. సాగు భూమిని కాపాడుకుంటేనే రేపటి మానవ మనుగడ ఉంటుందని లేకపోతే ప్రకృతి ప్రకోపానికి మానవజాతి అంతరించక పోకతప్పదన్నారు. తన పరిశోధనకు సహకరించిన రీసెర్చ్ గైడ్ డాక్టర్ బీనవేణి రామ్ షఫర్డ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పరంధాములు, ఫెలోషిప్ అందించిన యుజిసి, ఉస్మానియా యూనివర్సిటీలకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.






# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## సంబంధిత శాఖ అధికారుల సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షా సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ఇప్పటి వరకు మంజూరైన ఇండ్లు, మార్కౌట్, బేస్‌మెంట్ తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నెల 30లోపు అనుమతులు పొందిన ఇందిరమ్మ ఇండ్లకు మార్కౌట్ ప్రక్రియ పూర్తిచేసి, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిరంతరం ఇళ్ల నిర్మాణంపై పర్యవేక్షణ చేయాలని, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి దశకు సంబంధించిన ఫోటోలను నిబంధనల ప్రకారం సంబంధిత వెబ్‌సైట్‌లో సమయానికి అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఎటువంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఎంపీడీ వోలు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### డబుల్ బెడ్ రూం ఇండ్లలో నివాసం

# ఉండకుంటే ఇళ్ల పట్టాలు రద్దు

### తహసీల్దార్ సతీష్ కుమార్

**మందమర్రి, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
పట్టణంలో లబ్ధిదారులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో లబ్ధిదారులు నివాసం ఉండకుంటే వారి ఇంటి పట్టాలను రద్దు చేస్తామని మండల తహసీల్దార్ సతీష్ కుమార్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో నిర్మించిన 560 డబుల్ బెడ్ రూం ఇళ్లకు గాను 243 మంది అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి గత సంవత్సరము పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కేటాయించిన ఇండ్లలో లబ్ధిదారులు నివాసం ఉండటం లేదని సమాచారం ఉందని, లబ్ధిదారులు వారం రోజులలో వారికి కేటాయించిన ఇండ్లలో నివాసము ఉండ కుంటే వారికి జారీ చేయబడిన పట్టా సర్టిఫికెట్లను ప్రభుత్వ నిబంధనల ప్రకారము రద్దుచేసి గతంలో దరఖాస్తు చేసిన వారిలో అర్హులైన వారిని గుర్తించి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించడం జరుగు తుందని ఆయన స్పష్టం చేశారు.

# ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సునీల్ మాట్లాడుతూ.. సమాజ సేవలో యువత ముందుండాలని, ప్రతి విద్యార్థి బాధ్యత, క్రమశిక్షణతో మెలగాలన్నారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ 24 రోజున ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తామన్నారు. యువత మారితేనే సమాజం దానంతట అదే మారుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు జ్ఞానేశ్వర్, వనజ, ప్రదీప్, రామారావు, నవీన్ రెడ్డి, అశోక్, శ్రీనివాస్, గంగాధర్, సుభాష్ పాల్గొన్నారు.

# బతుకమ్మ వీడియోలకు ప్రోత్సాహకాలు

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో జరుగుతున్న బతుకమ్మ సంబరాలను మరింత ఉత్సాహభరితంగా మార్చేందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళలు, బతుకమ్మ గ్రూపులు తీసిన వీడియోలను కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌కి పంపితే, అందులో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రోత్సాహకాలు అందజేస్తామని కలెక్టర్ ప్రకటించారు. రెండు నిమిషాల లోపు నిడివి గల హై క్వాలిటీ వీడియోలను ఈ నెల 30లోగా పంపాలని సూచించారు. ఎంపికైన వీడియోలను జిల్లా అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో పోస్టు చేస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు తమ



వీడియోలను వాట్సాప్ నంబర్ 91005 77132కి పంపాలని కోరారు. వీడియో పంపేటప్పుడు వ్యక్తి పేరు లేదా బతుకమ్మ గ్రూప్, సంఘం పేరు, చిరునామా, మొబైల్ నంబర్ తప్పని సరిగా ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# కలెక్టరేట్‌లో నాల్గవ రోజు బతుకమ్మ సంబురాలు




**నిర్మల్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
బుధవారం రాత్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నాల్గవరోజు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బతుకమ్మలకు పూజలు చేశారు. పంచాయతీ అధికారులు, ఉద్యోగులతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిరోజు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. అంతకుముందు పలువురు మహిళా ఉద్యోగులు వేసిన రంగవల్లులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ మహిళా ఉద్యోగులు, సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ బతుకమ్మ వేడుకల్లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





### మిషన్ భగీరథ కార్మికుల

# సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్యే కోవ లక్ష్మికి వినతిపత్రం అందజేత

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులు గత ఆరు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బకాయిల వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.వేతనాల సమస్యతో పాటు కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను ఎమ్మెల్యేకు కార్మికులు వివరించారు. అన్ని సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# మహిళ ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం

**జన్నారం, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని, మహిళా ఆరోగ్యమే కుటుంబం ఆరోగ్యమని మండల ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఉమాశ్రీ అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ వైద్య శిబిరం డాక్టర్ ప్రసాద్ ఎన్‌సిడి ప్రోగ్రామ్ అధికారి మంచిర్యాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శ్రావ్య (స్త్రీ వైద్య నిపుణులు) డాక్టర్ ప్రీతి (పిల్లల వైద్య నిపుణులు పాల్గొన్నారన్నారు. జన్నారం మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలు, చిన్నపిల్లల కు పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇక ముందు నిర్వహించే వైద్య శిబిరాలను మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి హెల్త్ సూపర్వైజర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తు కోసం వృత్తి విద్యా శిక్షణ

**జైనూర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు సెలవుల్లో లభించే సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా శిక్షణలో మరింత రాణించగలరని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ సిర్పూర్ (యూ) ప్రిన్సిపాల్ వెంకటస్వామి, ఓకేషనల్ ట్రైనర్ చంద్రకాంత్, రాహుల్ తెలిపారు. దసరా సెలవుల్లో భాగంగా తెలంగాణ మోడల్ స్కూల్ సిర్పూర్ (యూ) విద్యార్థులకు బుధవారం ఉట్నూరులోని ఆన్‌లైన్ కంప్యూటర్ సెంటర్లలో వృత్తి విద్యపై 10 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి విద్య నేర్చుకునే విద్యార్థులకు సాధారణ పాఠశాల రోజులతో పాటు సెలవు దినాల్లో ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా వారిలో నైపుణ్యం మరింత పెంపొందే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా మంహిత ఆన్‌లైన్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ మరియు శ్రీలక్ష్మీ ప్రింటింగ్ ప్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పది రోజుల పాటు వృత్యాంతర శిక్షణ ఇచ్చి, శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు సెలవుల్లోని సమయాన్ని శిక్షణ కోసం కేటాయించి సద్వినియోగం చేసుకొని విద్యలో ప్రతిభ కనబరచాలని వారు ఆకాంక్షించారు.



# చంద్రవెల్లిలో జాడి వెంకటి సంతాప సభ

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ద్వారా దండకారణ్యంలో సాయుధ పోరాటం చేస్తున్న ఆఖరి మావోయిస్టు వరకు మట్టు పెట్టిన విప్లవ పంథాను మాత్రం నిర్మూలించలేరని విప్లవ రచయితల సంఘం (విరసం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీనా కపాణి అన్నారు. బుధవారం మండలం లోని చంద్రవెల్లి గ్రామంలో ఇటీవల ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం గరియాబంద్ ఎన్ కౌంటర్‌లో మృతి చెందిన జాడి వెంకటి అలియాస్ విమ ల్ సంతాప సభలో ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. మూడు దశాబ్దాలకుపైగా విప్ల వోద్యమంలో పాల్గొని బలిదానాల నుండి, చరిత్ర నుండి విప్లవోద్యమ పంథా రూపుది ద్దుకుంద న్నారు. అంతిమంగా సాయుధ పోరా టాన్ని అణచివేసినప్పట ికీ వర్గ పోరాటం మాత్రం బతికే ఉంటుందని గుర్తుంచుకో




వాలన్నారు. సామాజిక కార్యకర్త, సికాస ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన హుస్సేన్ మాట్లా డుతూ మావోయిస్టు పార్టీలో కాంగ్రె స్‌లో చర్చించకుండా 53 ఏళ్ల సాయుధ పోరాట ఉద్యమాన్ని విరమిస్తూ ఆ పార్టీ కేంద్ర కమిటీ పోలేటి బ్యూరో సభ్యులు అభయ్ ప్రకటన విడుదల చేయడం ద్రోహంగానే భావించాల్సి వస్తుందన్నారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణరావు మాట్లాడుతూ సింగరేణిలో సికాస పోరాటం ఫలితంగా కార్మికులు అనేక హక్కులు సాధిం చుకున్నారని గుర్తు చేశారు. సంతాప సభలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకురి లక్ష్మణ్, ఉపాధ్యక్షు లు వినోద్, కోశాధికారి వై .పర్వతాలు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్య వర్గ సభ్యులు జాగేటి పోశం, అయిందాల సారయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, అమరుల బంధుమిత్రుల కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మకుమారి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శాంత క్క, న్యూ డెమోక్రసీ నాయకులు చాంద్ పాషా, చంద్రవెల్లి మాజీసర్పంచ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామసభను అడ్డుకున్న గ్రామస్తులు

**మందమర్రి, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామ పంచా యతీ ఆవరణలో నిర్వహించిన గ్రామసభను గ్రామ స్తులు అడ్డుకున్నారు. మండలంలోని సారంగపల్లి గ్రా మపంచాయతీ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ, అటవీ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభను గ్రామస్తులు అడ్డుకున్నారు. సింగరేణి యాజ మాన్యం ఆర్కేపి ఓసీపీ ఫేజ్-2 విస్తరణ కోసం ఇం దారం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని తుర్కపల్లి, సారం గపల్లి, వెంకటాపూర్, మంచిర్యాల బీట్ ల పరిధిలోని 366.4198 హెక్టార్ల అటవి భూమి సేకరణ కోసం పంపిన ప్రతిపాదన మేరకు పోడు వ్యవసాయం, అటవీ హక్కు దారుల వివరాల సేకరణ కోసం గ్రామ సభ నిర్వహించగా గ్రామస్థులు ఆందోళన చేపట్టారు.

## పారిశుధ్య పనులు పర్యవేక్షించాలి



**ఖానాపూర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్యం పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఖానాపూర్ ఎంపీడీవో సిహెచ్ రత్నాకర్ రావు అన్నారు. బుధవారంబాదనకుర్తి గ్రామంలో పారిశుద్ధ్య పనులను, జిపి రికార్డ్స్ ను పరిశీలించారు. సిబ్బంది గ్రామాల్లో పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు.

## అన్నపూర్ణ దేవిగా దుర్గామాత

**మందమర్రి, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
దుర్గాదేవి శరన్నవరాత్రి పూజ మహోత్సవాలు పట్ట ణంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. పట్టణంలోని దుబ్బ గూడెం శ్రీశ్రీశ్రీ దుర్గా భవాని సేవ మండలి ఆధ్వర్యం లో దుర్గా దేవి నవరాత్రి పూజా మహోత్సవాలు ఘ నంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మం డపంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మండపం నిర్వాహ కులు దుర్గరాజు మాట్లాడుతూ 2003నుంచి ప్రతీ సంవత్సరం దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల, దాతల సహకారంతో గత దశాబ్ద కాలంగా అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నామన్నారు. పట్టణ ప్రజలు అమ్మవారిని దర్శించుకుని దుర్గామాత కృపా కటాక్షాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కోలేటి శివప్రసాద్, రామటెంకి పోషం, చెలిమేటి చంద్రమౌళి, దేవరకొండ లక్ష్మణ్, దుర్గం శివ రామకృష్ణ, సాయి రాజ్, రాహుల్ పాల్గొన్నారు.



## స్వచ్ఛత హి సేవపై
# కళాజాత ప్రదర్శన




**బెజ్జూర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలంలోని సలుగుపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవపై కళాజాత ప్రదర్శన కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సత్య కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ... స్వచ్ఛత హి సేవ, డెంగీ, జ్వరాలు, జాగ్రతలు, తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ప్రమాద బీమాపై, పెన్షన్, తదితర పథకాలపై కళాజాత బృందం మ్యాజిక్ షో ద్వారా ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. ప్రధానమంత్రి పాలసీలపై వివరించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో బీమా కుటుంబానికి ధీమాని తెలిపారు. సైబర్ మోసాల పట్ల ఖాతాదారులకు అర్ధమయ్యే విధంగా తెలిపారు. గ్రామంలో పరిశుభ్రత పాటిస్తేనే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గ్రామీణ బ్యాంకులో ఆధార్ కేవైసీ చేసుకొని ఖాతా దారులు బ్యాంకుకు వచ్చి నమోదు చేసుకోవాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి భద్రయ్య,కళాజాత బృందం సభ్యులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు అపోహలు వీడి
# అవయవ దానం చేయాలి

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
ప్రజలు అపోహలు వీడి నేత్ర, అవయవ దానానికి ముందుకు రావాలని బెల్లంపల్లి రూరల్ సిఐ హనూక్ కోరారు. బుధ వారం బెల్లంపల్లి మండలంలోని బుధ కుర్దు గ్రామంలో ఇటీ వల ఎద్దు దాడిలో మృతి చెందిన జంగపల్లి రాజారాం సంస్మ రణ సభలో పాల్గొని మాట్లాడారు. ప్రతి మనిషికి మరణం తప్పదని, జీవించినప్పుడే ఇతరులకు సహాయపడాలని కోరా రు. మరణించిన జంగపల్లి రాజారాం నేత్ర దానం ద్వారా మరణించి జీవిస్తున్న వారి నేత్రాల ద్వారా ఈ ప్రపంచాన్ని చూస్తున్నారని చెప్పారు. రాజారామ్ స్ఫూర్తితో ప్రజలు అవ యవ దానానికి ముందుకు రావాలని కోరారు. అనంతరం రా జారామ్ కుటుంబ సభ్యులను అభినందించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ టి. మల్లేష్, జన హిత సభ్యులు భీమిని కనకయ్య లు నేత్రదానానికి ముందుకు రావడంతో వారికి అభినందన పత్రాలు అందజేశారు.






## మున్నూరుకాపు సంఘం కమిటీ ఎన్నిక

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో బుధ వారం మున్నూరుకాపు సంఘం మండల యూత్ కమిటీ, జిల్లా హడక్ కమిటీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆసిఫాబాద్ మండల యూత్ అధ్యక్షులుగా గజ్జల వినోద్, ప్రధానకార్యదర్శిగా ఏపూరి శ్యాం సుందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా కమిటీ పదవీకాలం ముగిసిపోవడంతో జిల్లా హడక్ కమిటీని ఎన్నుకున్నారు. ఆసిఫాబాద్ నుండి గాజుల జక్కయ్య, గడ్డల శంకర్, చిట్ల నారాయణ,రెబ్బెన మండలం నుండి జగడం సత్యనారాయణ, గోలెం తిరుపతి, చింతలమనేప ల్లి నుండి బల్దారపు రాజయ్య, పెద్దపల్లి శ్రీకాంత్, కౌటాల నుండి రాజయ్య, భాస్కర్, బెజ్జూర్ నుండి కిష్టయ్య, పెంచి కల్‌పేట్ నుండి సాయి, తిర్యాణి నుండి సంపత్, శంకర్, దహేగం నుండి సత్యనారాయణ, సతీష్ కుమార్, కగజ్ నగర్, రామయ్య, రాజయ్య, రాజశేఖర్, కిరణ్ కుమార్, శంకరమ్మలను హడక్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## పండుగ అడ్వాన్స్ చెల్లించాలి

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
డైస్, రేడియో గ్రాఫర్ ఉద్యోగులకూ పాత జీవో ప్రకారం పీఆర్సీ కలిపి జీతాలు చెల్లించాలి, దసరా పండుగ సంద ర్భంగా రూ.20 వేల అడ్వాన్స్ అందజేయాలని డిమాండ్ చేస్తూ, ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు చిరంజీవి నాయకత్వంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయ సూపరిండెంట్ ఎండి షఫీ యుద్దీన్‌కు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లా డుతూ... పర్మినెంట్ ఉద్యోగులకు రూ.25 వేలు దసరా అడ్వాన్స్ ఇస్తున్న సమయంలో సమానంగా శ్రమిస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను విస్మరించడం తగదన్నారు. ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యో గులకు కనీసం రూ.20 వేల పండుగ అడ్వాన్స్ ఇవ్వాలని కోరారు. ఎన్‌హెచ్‌ఎం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తు న్న ఈ ఉద్యోగులకూ ప్రభుత్వ గుర్తింపు లభించాలన్నారు. నూతన జీవో ప్రకారం కాకుండా పాత జీవో ప్రకారమే పీఆర్సీ కలిపి జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# తుంపెల్లి వాగుపై హైలెవెల్ వంతెన నిర్మించాలి



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ మండలంలోని తుంపెల్లి పెద్దవాగు వద్ద హై లెవెల్ వంతెన నిర్మించాలని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో మంగళవారం స్థాని కులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్య దర్శి మాట్లాడుతూ తుంపెల్లి వాగు వద్ద ప్రస్తుతం ఉన్న వం తెన ఎత్తు తక్కువ ఉండడంతో వర్షాకాలంలో వాగు ఉప్పొం గినప్పుడు పూర్తిగా మునిగిపోతుందని, దీంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని తెలిపారు. ఆసిఫాబాద్ నుంచి తుంపెల్లి, మాలాన్‌గొంది, శేఖంగొండి గ్రామాలు, తిర్యాని మండలానికి వెళ్లే ప్రధాన రహదారి పై వంతెన లేకపోవడం వల్ల విద్యార్థులు, రైతులు, వృద్ధులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజల ఓట్లతో గెలుస్తున్న ప్రజాప్రతినిధులు కనీస వంతెన కూడా నిర్మించలేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైన వారు స్పందించి తుంపెల్లి వాగుపై హై లెవెల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ నుండి తుంపెల్లి, మాలాన్‌గొంది, శేఖంగొండి గ్రామాలకు వెళ్లే రహదారి ప్రస్తు తం గుంతలతో నిండిపోయిందని, ప్రయాణికులు రోజూ ప్ర మాదాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.



### పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా

# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- క్వింటాలుకు రూ.7,521 మద్దతు ధర
- 'కపాస్ కిసాన్' యాప్‌పై అవగాహన కల్పించాలి
- సన్నాహక సమావేశంలో కలెక్టర్ దిశానిర్దేశం
- పత్తి కొనుగోలు ప్రక్రియపై కలెక్టర్, ఎస్పీ సమీక్ష
- మోడల్ కొనుగోలు కేంద్రాలను నెలకొల్పాలి..
- అక్రమాలకు తావిస్తే క్రిమినల్ కేసులు తప్పవు



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

పత్తిని అమ్ముకునే రైతులందరికీ 'కపాస్ కిసాన్ యాప్'పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. పత్తి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.'కపాస్ కిసాన్' మొబైల్ యాప్ డౌన్‌లోడ్, పత్తి కొనుగోలు కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి కలెక్టర్, ఎస్పీలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025ు26 సంవత్సరంకు సంబంధించిన పత్తి కొనుగోలు కార్యాచరణ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయుటకు కార్యాచరణ ప్రణాళిక పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. 'కపాస్ కిసాన్' మొబైల్ యాప్ ద్వా రా పత్తి రైతులకు సులభమైన విక్రయ ప్రక్రియ అని అన్నారు. రైతులు తమ పత్తిని మద్దత్తు ధరకు విక్రయించాలంటే ఈ యాప్ ద్వారా ముందుగా నమోదు చేసుకోవడం అవసరం అన్నారు. రైతులు వెంటనే కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని, తమ వివరాలతో నమోదు చేసుకోవాలని కోరారు. ఇది రైతులకు పారదర్శకంగా, వేగంగా, సురక్షితంగా పత్తి విక్ర యించే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. జిల్లాలో 5 వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం 4,31,042 ఎకరాలల్లో33.47 లక్షల క్వింటాళ్ల పత్తి పంట సాగు చేయబడుతుందని అంచనా వేయడం జరిగిందన్నారు. 11 సీసీఐ సెంటర్‌లు, 36 జిన్నింగ్ కేంద్రాల్లో రోజుకు సగటున 10, 490 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. సీసీఐ మార్గదర్శకాల ప్రకారం పత్తి పంటను క్వింటాలుకు రూ. 7521ల కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతు లు ఆధార్ ప్రామాణికం కావున వెంట ఉం చుకోవాలని, ఓటీపీ, కోడ్, బయోమెట్రిక్ లను వినియోగించుకోవాలన్నారు. అన్ని మార్కెట్ యార్డులు, జిన్నింగ్ మిల్లుల వద్ద రైతులు, పశువుల కోసం తాగునీరు ఏర్పాటు చేయాలనీ, మరుగు దొడ్ల మరమ్మతులు అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలన్నారు. అగ్ని మాపక శాఖ అధికారులు అన్ని జిన్నింగ్ మిల్లులను సందర్శించి అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన పరికరాలను అందించాలని, సంబంధిత సం స్థలకు తదనుగుణంగా సర్టిఫికెట్ జారీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని, డీఎస్పీ జీవన్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి గజనంద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఆర్థిక లబ్ధి

### సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు



**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ప్రధాని నరేంద్రమోదీ అమలు చేస్తున్న జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందని సిర్పూరు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యా లయంలో విలేకరుల సమావేశంలో బుధవారం మాట్లాడారు. గతంలో ఉన్న 5,12,18,28 శాతం జీఎస్టీ స్లాబ్‌ల్లో ఇప్పుడు కేవలం 5, 18 స్లాబ్‌ల విధానం తీసుకువచ్చి దేశ ప్రజలకు దసరా కానుకను ప్రధాని మోదీ అందించారన్నారు. 2014కు ముందు యూపీఏ ప్రభుత్వ హయాంలో అనేక రకాల పన్నులను తీసుకువచ్చి దేశ ప్రజలను దోచుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, వారికి ప్రధాని మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడే హక్కు లేదన్నారు. జీవిత, ఆరోగ్య బీమాపై సున్నా శాతం పన్ను, నిత్యావసర వస్తువులను ఐదు శాతం స్లాబ్ లోకి తేవడంతో ప్రజలందరికి ఆర్థిక లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజలందరూ జీఎస్టీ సంస్కరణలను వినియోగించుకోవాలన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని ఓ టూ వీలర్ షోరూంను సందర్శించి జీఎస్టీ వల్ల తగ్గిన వాహన ధరలను షోరూం సిబ్బందిని అడిగిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్, అశోక్, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్‌రావు, సత్తన్న, కమలాకర్‌రావు, శ్రీదేవి, రమేష్, సంతోష్, నాగేశ్వర్‌రావు, రామన్న, సత్యనారాయణ, శ్రీనివాస్, చిరంజీవి, సత్యనారాయణ పాల్గొన్నారు.



## పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

**జన్నారం, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

గర్భవతులు బాలింతలు పౌష్టికమైన ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, ఏపీఎం లలితా కుమారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల కేంద్రంలోని వసుంధర మండల సమాఖ్య సమావేశం అధ్యక్షురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత.. మంచి ఆహారం తీసుకుంటేనే పుట్టిన పిల్లలు దృఢంగా ఉంటారన్నారు. పుట్టిన పిల్లలకు తప్పకుండా ముర్రుపాలు తాగించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికమైన ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలన్నారు. అనంతరం ఏపీఎం లలితా కుమారి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. గ్రామ సమైక్య సంఘాల్లో తప్పకుండా ఉండాలన్నారు. పొదుపు సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఐకెపి మహిళలు గ్రామ సమైక్య మహిళలు సీసీలు ఎస్ఆర్పీలు పాల్గొన్నారు.

## యూరియా కోసం

## వర్షంలో రైతుల పడిగాపులు

**కోటపల్లి, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

రైతులకు యూరియా కష్టాలు తీరటం లేదు. పంటలకు సరిపడా యూరియా సరఫరా కాకపోవడంతో రైతులు యూరియా కోసం అరిగోస పడుతున్నారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద బుధవారం ఉదయం యూరియా కోసం టోకెన్స్ పంపిణీ చేశారు. టోకెన్స్ కోసం పెద్ద సంఖ్యలో రైతులు తరలిరాగా అదే సమయంలో వర్షం కురిసింది. భారీ వర్షం కురిసిన లెక్క చేయకుండా రైతులు యూరియా కూపన్ల కోసం లైన్ కట్టి పడిగాపులు కాశారు. యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు చూసి ఇలాంటి కష్టం పగవాడికి కూడా రావద్దని అనుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల పంటలకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని కోరుతున్నారు.



### ప్రభుత్వ కళాశాలలో

## బతుకమ్మ వేడుకలు



**నార్నూర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలను పేర్చి పూజలు నిర్వహించి చిత్తూచిత్తూల బొమ్మ.. శివుడి ముద్దుల గుమ్మా అంటూ మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు ఆడి పాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకట కేశవులు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజలను ఏకతాటిపై తీసుకొచ్చే పండుగని అన్నారు. గౌరమ్మ కృపా, కటాక్షం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమంలో పాలు పంచుకోవాలని సూచించారు. అనంతరం జాతీయ సేవా పథకం అధికారి బాలాజీ కాంబ్లే మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటరమణ, ఉదయ్ కుమార్, నరేష్, అజయ్ కుమార్, సుజాత, రచన, వరుణ్ రెడ్డి పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

కొమురంభీం ఆసిఫాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థినులకు పరిచయం చేయడం ఆనందదాయకమని ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీలక్ష్మి తెలిపారు. ఈ వేడుకల్లో డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ విశాఖ, లలిత తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జూర్‌లో మెగా హెల్త్ క్యాంప్

**బెజ్జూర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు వైద్యులు మన్విత, శ్రావణ్ తెలిపారు. ఈ సందర్భంగా స్నాపా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించినట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు రక్తనామూనాలు సేకరించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. వర్షాకాలం కావున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, పౌష్టికాహారం తీసుకోవాలని పలు సలహాలు సూచనలు తెలిపారు.







# జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో కొనసాగుతున్న వ్యవసాయ సాగుకు అనుగుణంగా సకాలంలో యూరియా, ఎరువులు కార్యచరణ ప్రకారం పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా సహకార శాఖ అధికారి బిక్కులతో కలిసి మండల వ్యవసాయ అధికారులతో యూరియా, ఎరువుల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా, ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, వ్యవసాయ సాగుకు అనుగుణంగా సకాలంలో కార్యచరణ ప్రకారం రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ఫర్టిలైజర్ దుకాణాలలో యూరియా, ఎరువుల నిల్వలు పరిశీలించి దుకాణ యజమానులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ-పాస్ మిషన్లలో నమోదు చేయబడిన వివరాలు, సంబంధిత ఫర్టిలైజర్ దుకాణాలలో నిల్వ ఉన్న ఎరువుల వివరాలలో ఎలాంటి విభేదాలు ఉండకూడదని తెలిపారు. యూరియా పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఫర్టిలైజర్ దుకాణాల నుండి అధిక మొత్తంలో కొనుగోలు చేసే వారి వివరాలు పరిశీలించాలని, కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదు జారీ చేసి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని, ఫర్టిలైజర్ దుకాణంలో ధరల వివరాలు, నిల్వ ఉన్న ఎరువుల వివరాలు ప్రదర్శించాలని తెలిపారు. పంట సాగు చేస్తున్న రైతులు, సాగు చేయని రైతుల వివరాలు సేకరించి నివేదిక అందించాలని తెలిపారు. కాలానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటల వివరాలు, సాగు మెళకువలు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పంట సాగు విస్తీర్ణం, యూరియా, ఎరువుల పంపిణీ, పంట సాగు చేసే రైతుల వివరాలు తదితర అన్ని అంశాలు అనుసంధానమై ఉంటాయని, నివేదిక స్పష్టంగా ఉన్నట్లయితే వరి ధాన్యం, పత్తి, ఇతర పంటల దిగుబడి, కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1 వేయి 560 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముందని, 1 వేయి 600 మెట్రిక్ టన్నులు అందించడం జరుగుతుందని, మిగిలిన మొత్తాన్ని నిల్వ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో నిర్లక్ష్యం వహించిన

# అధికారులపై చర్యలు తీసుకోవాలి

**నార్నూర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో గందరగోళం జరిగిందని రాజ్ గోండు సేవా సమితి మండల అధ్యక్షుడు ఆత్రం పరమేశ్వర్ ఆరోపించారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని కుమ్రం భీం కాంప్లెక్స్ లో కుమ్రం భీం విగ్రహం వద్ద మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన ఇందిరమ్మ కమిటీకి తెలుపకుండా, ఎలాంటి గ్రామసభలు ఏర్పాటు చేయకుండా, పంచాయతీ కార్యదర్శులకు కూడా తెలియకుండా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని దుయ్యబట్టారు. ఇప్పటికే అవకతవకలపై ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, తహసీల్దార్ జాడి రాజా లింగంకు వినతి పత్రం అందజేశామన్నారు. పక్కా భవనాలు ఉన్నా, ప్రభుత్వ శాఖలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సైతం ఇవ్వడం గమనార్హమని విమర్శించారు. ఇండ్ల పంపిణీలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు కుమ్ర చతుర్రావ్, సిడం మాల్కు పటేల్, ఆత్రం భీం రావ్ తదితరులున్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలి

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

సామాజిక ఉద్యమానికి నాంది పలికి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, స్త్రీ విద్యా, స్త్రీ సాధికారిక కోసం, మూఢనమ్మకాల నిర్మూలన కోసం, అహర్నిశలు కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న బిరుదుతో గౌరవించాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే అన్నారు. సత్యశోధక స్థాపన 152వ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలోని మహాత్మ జ్యోతిరావు పులే దంపతుల విగ్రహాలకు మాలి మహా సంఘం, సావిత్రిబాయి పూలే మహిళా మండలి సభ్యులతో కలిసి పూలమాలవేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పులే దంపతులు 24 సెప్టెంబర్ 1873న "సత్యశోధక సమాజాన్ని" స్థాపించి సమసమాజ నిర్మాణం



కోసం, స్త్రీ విద్యా ,స్త్రీ సాధికారత, స్త్రీల హక్కుల కోసం ,సామాజిక న్యాయం కోసం అహర్నిశలు తమ జీవితాంతం కృషి చేసిన గొప్ప త్యాగమూర్తులని గుర్తు చేశారు. వారిని ఆదర్శంగా తీసుకుని భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిబాపూలేను తన గురువుగా భావించి భారత రాజ్యాంగాన్ని రాశారన్నారు.

# డిగ్రీ కళాశాలలలో బతుకమ్మ సంబరాలు

**కుభీర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని తపస్వి , వివేకానంద డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు, మహిళా అధ్యాపకులు కలిసి తీరొక్క పువ్వులతో బతుకమ్మని అందంగా ముస్తాబు చేశారు. శోభాయాత్రగా పురవీధుల గుండా నృత్యాలు చేసి స్థానిక పెద్దవాగులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాళ్లు డాక్టర్ సట్ల రవి, సంధ్యా రాణి, అధ్యాపకులు ఏశాల దత్తాత్రి, మౌనిక, లక్ష్మి, రాములు, సాయన్న, ధర్మ కిరణ్, లక్ష్మణ్, కందూర్ శ్రీనివాస్, గాజుల దత్తాత్రి, శ్రీకాంత్, రాజు, విజయ్, లింగన్న పాల్గొన్నారు.





# బైంసాలో పోలీసుల ప్రజావాణి

**ముథోల్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ప్రజలకు ఏ సమస్య ఉన్న వెంటనే పోలీస్ శాఖలు సంప్రదించాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల పేర్కొన్నారు. బుధవారం భైంసా పట్టణంలో పోలీసుల ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ ప్రజల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. మీ-కోసం పోలీస్ అనే స్ఫూర్తితో పోలీస్ శాఖ పని చేస్తుందని ప్రజలు నిర్భయంగా తమ సమస్యలు చెప్పవచ్చని తెలిపారు. కుటుంబ సమస్యలు ఉన్న కౌన్సిలింగ్ ద్వారా పరిష్కారం చేస్తామని భరోసా కల్పించారు.

## పాఠశాలల్లో పనులు

# త్వరగా పూర్తి చేయాలి

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**


ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్, ఇన్చార్జి డీఈవో దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో విద్యా, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో పాఠశాలలో మౌలిక వసతులు, తరగతి గదుల నిర్మాణం, అదనపు గదుల నిర్మాణం అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ విద్యాలయాల్లో మౌలిక వసతులు, తాగునీరు మూత్రశాలలు, బాలికల కోసం ప్రత్యేక మూత్రశాలలు, విద్యుత్ సరఫరా, గదుల నిర్మాణాలు, అదనపు గదుల నిర్మాణాలు ఇతర పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి జుగా, ప్రధాన మంత్రి జన్మన్ పథకాల కింద చేపడుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో విద్యారంగంలో చేపట్టిన పనులు త్వరగాపూర్తి చేసి వినియోగంలోకి తీసుకు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిలిచి పోయిన పనులపై సంబంధిత కాంట్రాక్టర్లతో సంప్రదించాలని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మౌలిక వసతుల పనులు పూర్తి చే యాలన్నారు. సమావేశంలో విద్యాశాఖాధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలి

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలో బీఆర్ఎస్‌కు పెద్ద షాక్ తగిలింది. పట్టణంలోని మూడు వార్డులకు చెందిన బీఆర్ఎస్ అధ్యక్షులు కాంగ్రెస్ గూటికి చేరారు. బుధవారం కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో 18,19 వార్డుల బీఆర్ ఎస్ అధ్యక్షులు లంక కార్తీక్, ఎండి మతీన్ లతో పాటు 15వ వార్డు బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు బబిత, దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, ప్రధాన కార్యదర్శి షేక్ రఫీక్, కోశాధికారి షేక్ చాంద్ పాషా, సలహాదారు మహ్మద్ షరీఫ్, వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాదీర్‌తో పాటు కార్యవర్గ సభ్యులు, పట్టణంలోని రణదివేనగర్, గాంధీనగర్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. పార్టీకి ఒక రక్షణ కవచంలా తాను పని చేస్తానన్నారు.



కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఎవరు వచ్చినా పార్టీలోకి ఘన స్వాగతం పలుకుతామన్నారు. బీఆర్ఎస్ వార్డ్ ప్రెసిడెంట్ల చేరికతో ఆయా వార్డుల్లో పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, 5 వందలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లాంటి మంచి పథకాలు ప్రజల దరి కి చేరుతూ మిగతా పార్టీలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అంతా కలిసి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ రావు, మునిగిల విఠల్, భూపెల్లి శ్రీధర్, సుధాకర్ గౌడ్, నాగన్న, కొండ గంగాధర్, రఫీక్, దేవిదాస్, శ్రవణ్ నాయక్, చాంద్ పాషా, చిత్రు, సలీం, మహేందర్, సాహెబ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్ పునరుద్ధరణ పనుల పరిశీలన



**వాంకిడి, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని పాత ఎస్బీఐ బ్యాంకు నుంచి హనుమాన్ మందిర్ వెళ్లే దారిలో విద్యుత్ లైన్ పునరుద్ధరణ పనులను ఎస్ఈ శేషారావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ ఏరియాలో గతంలో విద్యుత్ స్తంభాలు ఇరుకుగా ఉండడం వల్ల విద్యుత్ తీగలు ఇబ్బందికరంగా మారి తరుచు సరఫరాలో అంతరాయం ఏర్పడిందని చెప్పారు. ఈ నేపథ్యంలో స్తంభాలు తొలగించి విద్యుత్ తీగలను సవరిస్తున్నామన్నారు. వినియోగదారులు ఇబ్బంది పడకుండా మెరుగైన విద్యుత్‌ను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదే విధంగా విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సాంకేతిక పరంగా సౌకర్యంగా ఉండేలా టీజీఎన్‌పీడీసీఎల్ యాప్ రూపొందించినట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ శేషారావు తెలిపారు. వినియోగదారులు తమ ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సేవలు పొందవచ్చని సూచించారు. 20 ఫీచర్లతో యాప్ రూ పొందించామని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబరు 18004250028, 1912 అందుబాటులో ఉంటాయని సూచించారు.



## కలెక్టరేట్‌లో సభ్యత్వ నమోదు

**నిర్మల్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీకృత భవనంలో వివిధ శాఖలో పనిచేస్తున్న ముస్లిం ఉద్యోగుల నుంచి సభ్యత్వాన్ని స్వీకరించి సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోజుద్దీన్ విరసం తల్లి నిజాముద్దీన్ ఎజాస్ ఇర్ఫాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ కార్మికులకు
## వేతనాలు చెల్లించాలి



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
మిషన్ భగీరథ గ్రిడ్ పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 16వ తేదీ నుండి కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో కాంట్రాక్టు కార్మికులను పర్మ నెంట్ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నేడు కార్మికుల హక్కులను విస్మరిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు చిరంజీవి, తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ బాలేష్, కో కన్వీనర్ షేక్ షకీర్, జంషాద్, కార్మికులు రఫిక్, భగవత్, పురుషోత్తం, రవీందర్ కుమార్, సోహైల్, వెంకటేష్, తాజ్, లక్ష్మణ్, శివ పాల్గొన్నారు.

## విద్యా నిధి పథకానికి
## దరఖాస్తు చేసుకోవాలి

**నిర్మల్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి దయానంద తెలిపారు. విదేశాల్లో చదువుకునేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని, వారికి రూ.20 లక్షల వరకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. డిగ్రీ ఆపై విద్యార్హత గల విద్యార్థులు ఈనెల 23 నుంచి వచ్చే నెల 19 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు కార్యాలయంలో గాని వెబ్‌సైట్‌లో గాని సంప్రదించాలన్నారు.

## రైల్వే స్టేషన్ రోడ్డులో కొండచిలువ హల్ చల్



**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ వెళ్లే మార్గంలో భారీ కొండచిలువ రోడ్డు దాటుతూ కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. కొండచిలువను చూసేందుకు జనాలు భారీగా గుమిగూడి ఆసక్తి చూపుతున్నారు. గత నాలుగు రోజులుగా ఈ కొండచిలువ పేపర్ మిల్ ఏరియాలో తిరుగుతోంది. నాలుగు రోజుల క్రితం ఇదే కొండచిలువ రోడ్డు దాటి పేపర్ మిల్లు గోడ ఎక్కి మిల్లు లోపలికి వెళ్లగా మళ్ళీ ఇప్పుడు రోడ్డు పై కనిపించడంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ శాఖ అధికారులు పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలేయాలని కోరుతున్నారు.

## బదిలీ వర్కర్ టూ జనరల్ అసిస్టెంట్లుగా



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
సింగరేణి కోల్ కెమికల్ కంపెనీ లిమిటెడ్ సంస్థలోని భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు, సర్ఫేస్‌లో బదిలీ వర్కర్లుగా పని చేస్తున్న కార్మికులకు సింగరేణి యాజమాన్యం తీపి కబురు అందించింది. 2024 డిసెంబర్ 31 నాటికి సింగరేణిలో కంపెనీ సూచించిన మస్టర్లు పూర్తి చేసిన బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబ ద్ధీకరిస్తూ సింగరేణి సీ అండ్ ఎండీ బలరాం నాయక్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో సింగరేణి వ్యాప్తంగా 1,258 మంది సింగరేణి

**జిల్లాలో 316 మందికి క్రమబద్ధీకరణ**

బదిలీ వర్కర్లు నేటి నుంచి జనరల్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహించను న్నారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు క్రమబద్ధీకరణపై సింగ రేణి సీఎండీ ఎన్ బలరామ్ నాయక్, డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రులతో చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకుంది. జిల్లాలో 316 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరిస్తూ శ్రీ రాంపూర్, మంద మర్రి, బెల్లంపల్లి ఏరియాలకు ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో 241 మందికి, మందమర్రిలో 64 మందికి, బెల్లంపల్లి ఏరియాలో 11 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరించనున్నారు. అలాగే రామగుండం-2 ఏరియాలో 303 మందికి, భూపాలపల్లి ఏరియాలో 250 మందికి, రామగుండం-3 అం డ్ అడ్రియాల ఏరియాలలో 167 మందికి, రామగుండం-1 లో 156 మందికి, కార్పోరేట్‌లో 21 మందికి, కొత్తగూడెం ఏరియాలో 20 మందికి, మణుగూరు ఏరియాలో 19 మందికి, ఇల్లందు ఏరియాలో ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరించే ఉత్తర్వులు జారీ చేయనున్నారు.

## కలెక్టరేట్ ఎదుట పంచాయతీ కార్మికుల ధర్నా




**మంచిర్యాల, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
గ్రామపంచాయతీ కార్మి కుల సమస్యలను పరిష్కరించి సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కార్మి కులు బుధవారం ధర్నా నిర్వహించారు. ప్రధాన రహదారి నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శనగా చేరుకున్నారు. ధర్నా అనంతరం పంచాయతీ అధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సకాలంలో వేతనాలు అందక కార్మికులకు పండగ పూట ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, సీఐటీయు నాయకులు దుంపల రంజిత్‌కుమార్, సంకె రవి, గోమాస ప్రకాష్, చల్లూరి దేవరాజ్, అంబటి లక్ష్మణ్, సాగర్, సుధాకర్, పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు యశోధ, లత, నాయకులు పోసవ్వ, లింగన్న పాల్గొన్నారు.





## కోలిండియా పోటీలకు
## ఎంపికైన ఏరియా క్రీడాకారులు

**మందమర్రి, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంపెనీ స్థాయి వార్షిక పోటీల్లో ఏరియా కార్మిక క్రీడాకారులు పాల్గొని క్రీడల్లో ప్రతిభ కనబరిచి కోల్ ఇండియా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణ తెలిపారు. బుధవారం భూపాలపల్లి మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కంపెనీ స్థాయి బాడీబిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఏరియా కు చెందిన బత్తుల వెంకట స్వామి ఈఎఫ్‌ఎం ఏరియా వర్క్ షాప్, బాడీబిల్డింగ్ (95 కేజీ ల విభాగం), బెల్లం అరుణ్ పంప్ ఆపరేటర్, కాసిపేట్-1, వెయిట్ లిఫ్టింగ్ (79 కేజీల విభాగం)లో గోల్డ్ మెడల్స్ సాధించి కోల్ ఇండియా పోటీలకుఎంపికయ్యారు. కోలిండియా పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి పతకాలు అందజేశారు. కాగా కోలిండియా పోటీలకు ఎంపికైన ఏరియా కార్మిక క్రీడాకారులను జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ, ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ లు ప్రత్యేకంగా అభినందించి, కోలిండియా పోటీల్లో అత్యద్భుత ప్రతిభ కనబరిచి ఏరియా పేరును నిలబెట్టాలని కోరారు.

## మెడికల్ సీట్ సాధించిన
## విద్యార్థికి సన్మానం

**తాండూర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో తాండూరు మండలం అచ్చలాపూర్ గ్రామపంచాయతీ పరిధి కొమ్ముగూడెంకు చెందిన పెరుగు రవిప్రసాద్ ఏ కేటగిరీలో మెడికల్ సీటు సాధించాడు. సింగరేణి రిటైర్డ్ కార్మికుడు పెరుగు లింగయ్య, పాపమ్మ దంపతుల కుమారుడు రవిప్రసాద్ హైదరాబాద్‌లో ఇంటర్మీడియట్ పూర్తి చేసి నీట్ పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే మెడికల్ సీటు సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థి రవిప్రసాద్‌ను కళాశాల యజమాన్యం జీఎం భగవాన్ రెడ్డి, జోనల్ ఇన్‌చార్జి అమరేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ వాసు, ఏజీఎం స్వరూప్, అడ్మిషన్ ఇన్‌చార్జిలు రాజ్ కుమార్, శ్రీకృష్ణదేవరాయలు, సురేష్ అభినందించారు.





## పవన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనర్..?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన మోస్ట్ అవైటెడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'OG They Call Him OG' సెప్టెంబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అంతకుముందే అంటే సెప్టెంబర్ 24 రాత్రి 09 గంటలకే పేయిడ్ ప్రీమియర్ షోల ద్వారా ప్రేక్షకులను పలకరించబోతోంది. ఇప్పటికే సినిమాకు సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ సూపర్ గా సేల్ అయ్యాయి. ట్రేడ్ వెబ్‌సైట్ Sacnilk నివేదిక ప్రకారం, OG సినిమా ప్రపంచవ్యాప్తంగా అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా రూ. 75 కోట్లు వసూలు చేసింది. ఇందులో భారతదేశంలో రూ. 45 కోట్లు, విదేశాల్లో రూ. 30 కోట్లు వచ్చాయి. OG సినిమా పవన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ ఇచ్చే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. పవన్ గత సినిమా హరిహర వీరమల్లు మొదటి రోజే రూ. 67 కోట్లు రాబట్టగా, OG మాత్రం ఆ రికార్డును తేలికగా బ్రేక్ చేయబోతోంది. మొత్తంగా OG ఓపెనింగ్ డే కలెక్షన్లు రూ. 150 కోట్ల వరకు ఉంటాయనే అంచనాలు ఉన్నాయి. ఇది పవన్ నటించిన భీమ్లా నాయక్ (2022) లైఫ్‌టైమ్ కలెక్షన్ అయిన రూ. 158 కోట్లకు చాలా దగ్గరగా ఉండడం విశేషం. ఈసారి OG ఆ రేంజ్‌ను కూడా దాటే అవకాశముంది. ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాకు సుజీత్ దర్శకత్వం వహించగా, DVV ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మించింది. పవన్ ఇందులో ఓజస్ గంభీర్ అనే గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించబోతున్నారు. అతనికి విరుద్ధంగా నడిచే క్రైం బాస్ 'ఓమీ భౌ' పాత్రలో ఇమ్రాన్ హష్మీ కనిపించబోతున్నారు. ఈ చిత్రంతో ఆయనకు ఇది తెలుగు డెబ్యూట్ కూడా. హీరోయిన్‌గా ప్రియాంక మోహన్, అలాగే ప్రకాశ్ రాజ్, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ అందించిన బీజీఎం ఇప్పటికే ఫ్యాన్స్‌ను ఊపేస్తోంది. OG సినిమాకు సెన్సార్ బోర్డ్ A సర్టిఫికేట్ ఇచ్చింది. ఇది పవన్‌కు 14 ఏళ్ల తర్వాత వచ్చిన 'A' సర్టిఫికేట్ చిత్రం. 2011లో వచ్చిన 'పంజా' తర్వాత ఇది ఆయన నటించిన మరో గ్యాంగ్‌స్టర్ డ్రామా కావడం విశేషం. ఇప్పటికే ట్రైలర్, పాటలు, పోస్టర్లు సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేసిన OG, విడుదలకు ముందే రికార్డుల వేట మొదలు పెట్టింది. ఇప్పుడు ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నది థియేటర్‌లో పవన్ మాస్ ర్యాంపేజ్ కోసమే..!



## క్యూట్ లుక్స్ తో సమంత..

సమంత రూత్ ప్రభు.. 'ఏమాయ చేసావే' సినిమాతో అందర్నీ మాయ చేసి పడేసింది. ఈ హీరోయిన్ ఎంట్రీ ఇచ్చిన మొదటి సినిమాతోనే టాలీవుడ్ లో ఎంతో మంచి పేరు సంపాదించింది.. అలా వరుసగా స్టార్ హీరోలతో అవకాశాలు అందుకొని అద్భుతమైన నటిగా పేరు తెచ్చుకోవడమే కాదు ఇండస్ట్రీలో ఉండే బడా ఫ్యామిలీలోకి కోడలుగా వెళ్ళింది. అలా అక్కినేని వంటి బడా ఫ్యామిలీలోకి కోడలుగా వెళ్లాక సమంత పేరు ప్రఖ్యాతలు మరింత పెరిగాయి. నాగ చైతన్యని పెళ్లి చేసుకున్న తర్వాత కూడా సినిమాల్లో రాణించిన సమంత పెళ్లైన నాలుగేళ్లకు ఏమైందో ఏమో కానీ ఇద్దరి మధ్య విభేదాలు వచ్చి విడాకులు తీసుకున్నారు. విడాకుల తర్వాత సమంత సినీ కెరీర్ చాలా వరకు నష్టపోయింది. అదే సమయంలో మయోసైటిస్ వ్యాధి ఆమె జీవితాన్ని తలకిందులు చేసింది. ఈ వ్యాధి వల్ల చాలా సంవత్సరాలు ఇండస్ట్రీకి దూరమైంది కూడా. అప్పుడప్పుడు సినిమాలతో పలకరించినప్పటికీ ఆ సినిమాలు ఆకట్టుకోలేదు. ఇదిలా ఉంటే వ్యాధి నుండి బయటపడ్డ సమంత మళ్ళీ తన అందంపై కాన్సంట్రేషన్ చేసింది. ఎప్పుడు జిమ్ లోనే గడుపుతూ మునపటి రూపాన్ని తెచ్చుకునేందుకు తెగ కష్టపడుతుంది. అటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫోటోలు అలాగే తాను ప్రమోట్ చేసే ఉత్పత్తులకు సంబంధించిన విషయాలను కూడా షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలోనే తాజాగా సమంత తనకి సంబంధించిన కొన్ని క్యూట్ ఫొటోస్ ని సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫొటోస్ లో సమంత క్యూట్ లుక్ కి చాలా మంది ఫిదా అవుతున్నారు. మునపటి సమంత అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఒకప్పుడు సమంత చాలా క్యూట్ గా ఉండేది. కానీ మయోసైటిస్ వల్ల సమంత శరీరం మొత్తం బలహీనంగా మారిపోయి మొహమంతా వాడిపోయినట్లుగా కనిపించింది. కానీ ఇప్పుడిప్పుడే మళ్ళీ తన అందంపై కాన్సెంట్రేట్ చేస్తోంది. అందులో భాగంగానే తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసిన ఫొటోస్ తో సమంత మునపటి లుక్ లోకి మారిపోయింది అని కామెంట్లు పెడుతున్నారు ఫ్యాన్స్. ఈ ఫొటోస్ లో సమంత పెట్టుకున్న వాచ్ అట్రాక్టివ్ గా కనిపిస్తోంది ప్రత్యేకమైన ట్రాపేజ్ ఆకారంతో ఉండే పియాజెట్ యొక్క సిక్స్టీ జువెలరీ వాచ్ ని సమంత తన చేతికి పెట్టుకుంది. దీని కాస్ట్ దాదాపు 30 లక్షలకు పైగానే ఉంటుందని తెలుస్తోంది. అలా సమంత లుక్ లో అన్నింటికంటే హైలైట్ గా ఆమె చేతికి పెట్టుకున్న వాచ్ నిలిచింది. సమంత పర్సనల్ విషయానికి వస్తే..ఈ మధ్యకాలంలో తరచూ తన రూమర్డ్ బాయ్ ఫ్రెండ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో కలిసి తిరుగుతూ కనిపిస్తోంది. అయితే అతను తన బాయ్ ఫ్రెండ్ అని అఫీషియల్ గా చెప్పడం లేదు.కానీ సమయం దొరికితే చాలు రాజ్ నిడిమోరుతో కలిసి టూర్లు, వెకేషన్ లకు వెళ్లడమే కాకుండా ఈ మధ్యకాలంలో ఒకే ఇంట్లో ఉంటున్నట్టు తెలుస్తోంది. రీసెంట్గా సమంత , రాజ్ ఇద్దరు కలిసి ఒకే జిమ్ నుండి బయటికి వచ్చిన వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. త్వరలోనే రాజ్ నిడిమోరు , సమంతల రెండో పెళ్లి జరగబోతుంది అనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి.



## జైలర్ 2 బిగ్ అనౌన్స్‌మెంట్..


సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం నటిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్ 2' సినిమాపై అభిమానుల్లో భారీ స్థాయిలో అంచనాలు నెలకొన్నాయి. 2023లో వచ్చిన జైలర్ సినిమా మంచి బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచి, రజనీకి మళ్లీ మాస్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. ఇప్పుడు అదే సక్సెస్‌ను కొనసాగించేందుకు నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో సీక్వెల్ తెరకెక్కుతోంది. తాజాగా ఓ ప్రెస్ మీట్‌లో మాట్లాడిన రజనీకాంత్, "జైలర్ 2ను 2026 జూన్ 12న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. షూటింగ్ చాలా బాగా జరుగుతోంది" అని తెలిపారు. మొత్తం షూటింగ్ పనులు 2024 డిసెంబర్ లేదా 2025 జనవరిలోపు పూర్తవుతాయని, ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్‌కు మంచి సమయం దొరుకుతుందని తెలిపారు. ఇప్పటికే ఈ చిత్రంలో మలయాళ లెజెండ్ మోహన్‌లాల్, కన్నడ పవర్ స్టార్ శివరాజ్‌కుమార్ పాత్రలు కొనసాగించనున్నారని సమాచారం. ఇక తమిళ సినిమానే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి పెరిగేందుకు, టాలీవుడ్ మాస్ గాడ్ నందమూరి బాలకృష్ణ కూడా ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారన్న టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ అధినేత కలానిధి మారన్ నిర్మిస్తుండగా, సంగీతాన్ని మళ్లీ అనిరుధ్ రవిచంద్రన్ అందిస్తున్నారు. ఫస్ట్ పార్ట్‌లో అనిరుధ్ ఇచ్చిన బీజీఎమ్ & సాంగ్స్ ఎంతగా వైరల్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అదే స్థాయి మ్యూజిక్ మళ్లీ జరగొచ్చని అభిమానులు భావిస్తున్నారు. ఫస్ట్ పార్ట్ చూసిన ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టే, జైలర్ 2లో మాస్ ఎలిమెంట్స్, ఎమోషనల్ డ్రామా, పవర్‌ఫుల్ యాక్షన్ సీన్స్ మరింత హై లెవెల్‌లో ఉంటాయట. దీంతో ఈ సినిమా కూడా ఇండస్ట్రీ హిట్ అవ్వడం ఖాయం అనే బలమైన నమ్మకంతో ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.





## 'ఓజీ' టీ -షర్ట్‌లో సీరియల్ బ్యూటీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మోస్ట్ అవైటెడ్ 'ఓజీ' నేడు ప్రేక్షకుల ముందుకు వస్తుంది. దీంతో పవన్ ఫ్యాన్స్ అంతా ఫుల్ 'ఓజీ' వైబ్ ఉన్నారు. ఈ క్రమంలో సీరియల్ నటి జ్యోతి రాయ్ 'ఓజీ' టీ-షర్ట్ ధరించి నెట్టింట హాట్ ఫొటో షూట్ షేర్ చేసింది. బ్లూ జీన్స్, వైట్ టీ- షర్ట్ ధరించి.. టీ షర్ట్ ముందు భాగంలో 'ఓజీ' ప్రింట్ చేయించి ఫొటోలకు ఫోజులిచ్చారు. అంతేకాదు పవన్ స్టైల్లో చేతిలో కత్తి పట్టుకొని కుర్రాళ్లను ఫిదా చేస్తున్నారు. 'ఓజీ' టీ- షర్ట్ లో జ్యోతి రాయ్ స్టన్నింగ్ ఫొటో షూట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ ఫొటోలను జ్యోతి రాయ్ తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఓజీ చూసేందుకు వేచి ఉండలేకపోతున్నాను అంటూ క్యాప్షన్ జోడించింది. 'గుప్పెడంత మనసు' సీరియల్ ద్వారా బాగా పాపులర్ అయ్యారు నటి జ్యోతి రాయ్. దీంతో పాటు తెలుగులో పలు సీరియల్స్, సినిమాల్లో కూడా నటించింది. సీరియల్స్ లో సంప్రదాయంగా కనిపించినప్పటికీ. .బయట మాత్రం గ్లామరస్ గా కనిపిస్తూ అందాలను వలకబోస్తుంది. అప్పుడప్పుడూ సోషల్ మీడియాలో హాట్ డాల్ గా కనిపిస్తూ కుర్రాళ్లకు చెమటలు పట్టేస్తుంది ఈ బ్యూటీ. 38 ఏళ్ళ వయసున్న ఈ బ్యూటీ తన కన్నా చిన్న వయసు ప్రేమాయణం నడిపి పెళ్లి కూడా చేసుకుందని సమాచారం. ఆ సమయంలో వీళ్ళ రిలేషన్ షిప్ సోషల్ మీడియాలో ఫుల్ హాట్ టాపిక్ గా నడిచింది. యంగ్ డైరెక్టర్ పూర్వరాజ్ అనే వ్యక్తిని జ్యోతి ప్రేమ వివాహం చేసుకున్నట్లు తెలుస్తోంది.



## 'మాస్ జాతర' రిలీజ్ డేట్ ఫిక్స్..

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న అతి పెద్ద మాస్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర' సినిమాపై ఇప్పటి వరకు పలు ఊహాగానాలు కొనసాగుతున్న తరుణంలో, నిర్మాత నాగ వంశీ ఒక క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమాకి సంబంధించి రిలీజ్ డేట్‌ను అక్టోబర్ 2, 2025న ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఈ సినిమా మొదటగా 2025 ఆగస్టు 27న విడుదల కావలసి ఉంది. కానీ పరిస్థితుల దృష్ట్యా విడుదలను వాయిదా వేయాల్సి వచ్చింది. అయితే తాజా ప్రకటనతో మళ్లీ సినిమాపై హైప్ మొదలైంది. నిర్మాతలు సినిమా రిలీజ్ డేట్ తెలియజేసిన వెంటనే బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్స్ ఉంటాయని తెలిపారు. ఈ చిత్రంలో రవితేజ మళ్లీ ఒక పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. గతంలో 'క్రాక్', 'విక్రమార్కుడు', 'వాల్తేరు వీరయ్య' వంటి చిత్రాల్లో పోలీస్ రోల్స్‌తో అభిమానులను మెప్పించిన రవితేజ, ఈసారి 'మాస్ జాతర'లో మరింత పవర్‌ఫుల్‌గా కనిపించనున్నాడు. ఈ చిత్రానికి భాను భోగరపు దర్శకత్వం వహిస్తుండగా, శ్రీలీల(Sree Leela) హీరోయిన్‌గా నటిస్తోంది. సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ ఇందులో రవితేజ తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్‌గా భీమ్స్ సిసిరోలియో పని చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాపై అంచనాలను పెంచింది. ఇటీవల రవితేజ చేసిన 'రావణాసుర', 'ఈగల్', 'టైగర్ నాగేశ్వరరావు' వంటి సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో, ఈ సినిమా విజయం కోసం అభిమానులు, చిత్రబృందం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే, రవితేజ తాజాగా థియేటర్ రంగంలోకి అడుగుపెట్టి, హైదరాబాద్ వనస్థలిపురంలో 'ఆర్ట్ సినిమాస్' పేరుతో థియేటర్ ప్రారంభించారు. ఇందులో EPIQ స్క్రీన్, డాల్బీ అట్మాస్ సౌండ్, 4K వీడియో క్వాలిటీ వంటి ఫీచర్లు ఉండడం విశేషం.

# రిజర్వేషన్లపై 'ఉత్కంఠ'

■ ఉత్కంఠ రేపుతున్న రిజర్వేషన్ల ప్రక్రియ ■ త్వరలో కొలిక్కి వచ్చే అవకాశం ■ ఆశావహుల ఎదురుచూపులు
■ కలిసొస్తాయో.. లేదోనని ఆశావహుల్లో ఆందోళన ■ పోటీ చేసేందుకు సిద్ధం చేసుకుంటున్న నాయకులు
■ స్థానిక ఎన్నికల పోరు షురూ ■ రిజర్వేషన్ల ఖరారుపై కసరత్తు పూర్తి ■ త్వరలో వెల్లడించనున్న ప్రభుత్వం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక ఎన్నికల పోరు త్వరలోనే ప్రారంభం కానుంది. ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అంద రూ ఆతృతగా ఎదురుచూస్తున్న రిజర్వేషన్ ల అంశం సైతం కొన్ని గంటల్లోనే తేలనుంది. తాజాగా స్థానిక ఎన్నికలకు సంబంధించి జిల్లా స్థాయిలో రిజర్వేషన్లు ఖరారు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో అధికార యంత్రాంగం వీటి ఖరారుపై కసరతు ప్రారంభించి కొలిక్కి తీసుకొచ్చారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఇటీవల జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమీక్ష నిర్వహించారు. రిజర్వేషన్ల కేటాయిం పునకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల ప్రకారం ఖరారు చేసే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. ఇందులో అనుసరించాల్సిన విధివిధానాలపై పంచాయ తీరాజ్, రెవెన్యూ, జిల్లా పంచాయతీ అధికారులకు సూచనలు చేశారు. జిల్లా స్థాయిలోనే వీటిని ఖరారు చేయడంతో ఈ ప్రక్రియను 2 రోజు ల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలుస్తోంది. దీంతో అధికార యంత్రాంగం కసరత్తు మొదలు పెట్టి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసింది. కీలకమైన రిజర్వేషన్ల అంశం తేలిపోనుండటంతో వీటి ప్రకారం త్వరలోనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

**జిల్లాలో ఇదీ పరిస్థితి...**

ఆదిలాబాద్ జిల్లాలో 20 జడ్పీటీసీ స్థానాలు ఉండగా... 168 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటి తో పాటు 473 సర్పం చ్ స్థానాలు ఉన్నాయి. వీటి పరిధిలో ఎన్నికలు జరగనుండగా.. అందరి చూపు రిజర్వేషన్లపైనే కేంద్రీ కృత మవుతోంది. ప్రభుత్వం ఈ సారి 42 శాతం బీ.సీ రిజర్వేషన్లు కల్పించనుండటంతో అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా రొటేషన్ పద్ధతిలో ఈ రిజర్వేషన్లు ఖరారు చేయనుండటంతో కొత్తగా ఎవరికి లాభం చేకూరుస్తుందోనని పల్లె వాసుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. వీటితో పాటు జిల్లాలో అధికంగా నోటిఫైడ్ (ఏజెన్సీ) ప్రాంతం ఉండటంతో ఇక్కడ కొన్ని మండలాల్లో ఎంపీపీ స్థానాలు ఎస్టీలకే రిజర్వ్ చేయాల్సి ఉంటుం ది. ఏజెన్సీ ప్రాంతంలో సర్పంచ్ స్థానాలు కూడా ఎస్టీలకే కేటాయించాల్సి ఉంటుంది. మరోపక్క జిల్లాలో ప్రస్తు తం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు సంబంధించిన రిజర్వేషన్ల స్థానాలు ఖరారు చేయనుం డటంతో అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. ఏ స్థానం ఎవరికి కేటాయిస్తారోనని సర్వత్రా ఉత్కంఠకు గురిచేస్తోంది. ఈ రిజర్వేషన్ల ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో అధికార యంత్రాంగం ఆ దిశగా దృష్టి సారించి ప్రక్రియను పూర్తి చేశారు. రిజర్వేషన్లు తేల్చినా ఇప్పుడే వెల్లడించే అవకాశం ఉండదని తెలుస్తోంది. ఈ జాబితాను అధికారులు రహస్యంగా ఉంచనున్నట్లు తెలిసింది. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చిన తర్వాతే వెల్లడించే అవకాశం కనిపిస్తోంది.

**ఫలించనున్న ఎదురుచూపులు...**

ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతుండటంతో ఆశావహుల ఎదురుచూపులు ఫలించనున్నాయి. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్నా స్థానిక ఎన్నికలు లేకపోవడంతో అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఆశావహుల్లోనూ తీవ్ర నిరాశ వ్యక్తమైంది. ఎన్నికల్లో పోటీ చేసి ప్రజాప్రతినిధులుగా రాణించేందుకు అనేక మంది సిద్ధమ వుతుండటంతో వీటి కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. రిజర్వేషన్ అనుకూలిస్తే వారు పోటీ చేయడం.. లేదంటే వారి కుటుంబీకులు, కలిసిరాకుంటే వారి అనుయాయుల ను పోటీలో నిలిపేందుకు ఇప్పటికే రంగం సిద్ధం చేసుకు న్నారు. ఏ పార్టీల నుంచి టికెట్లు తెచ్చుకొని పోటీలో నిలిచేందుకు సమాయత్తమవుతున్నారు. ముఖ్యంగా పల్లెల్లో పాలకవర్గాలు లేక పాలన అస్తవ్యస్తంగా మారింది. పంచా యతీలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా నిలిచిపోవ డంతో పల్లెలు పైసల కోసం ఆశగా ఎదురు చూస్తున్నాయి. తాజాగా తొలుత పరిషత్ ఎన్నికలు నిర్వహించి ఆ వెంటనే పంచా యతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధం కావడంతో అందరిలోనూ ఉత్సాహం వెల్లువిరుస్తోంది.

# వరద ముంపు నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయాలి



**నిర్మల్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలో భవిష్యత్తులో వరదలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో లేక్ ప్రొటెక్షన్ పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల భారీ వర్షాల కారణంగా పలు కాలనీల్లో వరదలు సంభవించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. వరదల నియంత్రణలో సర్వే, రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పట్టణంలో వరదలు సంభవించడానికి గల ప్రధాన కారణాలను గుర్తించి, వాటి నివారణకు శాశ్వత పరిష్కారాలు చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు, కాల్వలు, చెరువులు, నదీ వాగుల ప్రవాహ మార్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే అవసరమైతే మాస్టర్ ప్లాన్ ఆధారంగా సవరణలు చేసి, శాశ్వత రీతిలో వరద నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆర్. సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్లు రాజు, సంతోష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వైభవంగా బతుకమ్మ సంబురాలు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యతను భావితరాలకు తెలి యచెప్పేలా పండుగలను ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. అధికారిక బతుకమ్మ సంబురాల్లో భాగంగా బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ వద్ద గౌరమ్మకు ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం ఉత్సవాలను ప్రారంభించారు. మహిళా అధికారులు, విద్యార్థులతో కలిసి సరదాగా కోలాటాలు ఆడుతూ బతుకమ్మ గీతాలకు నృత్యాలు చేస్తూ అక్కడున్న వారిని ఉత్సాహపరిచారు. అనంతరం విద్యార్థినులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టు కున్నాయి. విద్యార్థినులు, అధ్యాపకులతోపాటు అధికారులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొ నడంతో కోలాహల వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డీఐఈఓ గణేష్ జాదవ్, బీసీ సంక్షేమ అధికారి రాజలింగు, ఇంచార్జి ప్రిన్సిపాల్ సూరజ్ సింగ్ పాల్గొన్నారు.







### తెగిన చెరువు కట్ట

# వృథాగా పోతున్న నీరు

**మందమర్రి, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామం గాంధారి ఖిల్లా బీబీ సమీపంలోని మేడి చెరువు కట్ట తెగిపోవడం ఆందోళన కలిగించింది. నిన్న కురిసిన భారీ వర్షానికి వరద నీరు చేరింది. చెరువు కట్ట తెగిపోవడంతో పెద్ద ఎత్తున నీరు వృథాగా పోతుంది. చెరువు కట్టకు మరమ్మతులు చేపట్టాలని రెండేళ్లుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో ఈదుస్థితి నెలకొందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నీటి ప్రవాహానికి పశువులు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## హెడ్ కానిస్టేబుల్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**కుభీర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఇటీవల కుభీర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ నారాయణ, హోం గార్డు గిరిధర్‌లపై దుండగుడు నారాయణ కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ నారాయణను బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ కుమార్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

### కోల్ ఇండియా పోటీలకు

# స్కై జిమ్ బాడీ బిల్డర్లు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో అక్టోబర్‌లో జరగనున్న కోల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు బెల్లంపల్లి స్కై జిమ్ బాడీ బిల్డర్లు ఎంపిక య్యారు. భూపాలపల్లి జిల్లాలోని సిఈఆర్ క్లబ్‌లోఈ నెల 23న జరిగిన సింగరేణి కంపెనీ బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించారు. సింగరేణి ఉద్యోగులైన జనగామ మొగిలి 75 కిలోల విభాగంలో పెసరి అర్జున్ 70 కిలోల విభాగంలో ప్రథమ స్థానం పొంది కోల్ ఇండియా పోటీలకు ఎంపికయ్యారు. అలాగే పులి శెట్టి కృష్ణ స్వామి 55 కిలోల విభాగంలో పాల్గొని ద్వితీయ స్థానం పొందారు. వీరు గత కొన్ని సంవత్సరాలుగా స్కై జిమ్‌లో శిక్షణ పొందుతున్నారు. కోల్ ఇండియా పోటీలకు ఎంపికైన వీరిని జిమ్ కోచ్ సదానందం, జిమ్ నిర్వాహకులు బాలకృష్ణ, చంద్రశేఖర్, క్రీడాకారులు అభినందించారు.





# నిర్మల్‌లో వ్యభిచార ముఠా గుట్టురట్టు

**నిర్మల్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలో అమాయక మహిళలను యువతులకు ఆశగా ఎరచూపి వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా సభ్యుల గుట్టును రట్టు చేశారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ జానకి షర్మిల వివరాలు వెల్లడించారు. నిర్మల్ పట్టణంలోని ఓ కాలనీలో వ్యభిచా రం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్పీ రాకేష్ మీనా పట్టణ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో దాడి చేయగా ముగ్గురు పట్టుబడ్డట్టు తెలిపారు మరో ముగ్గురు పరారైనట్లు వివరించారు. నఫియా బేగం ముఠాకు ప్రధాన సూత్రధారుని బిర్యాన్ చాంద్ మమ్మద్ ఇర్ఫాన్ ను రెడ్ అండ్‌గా పట్టుకోవడం జరిగింది అన్నా రు. ముఠా సభ్యురాలు అందరిని బెదిరించి ఈ వ్యభిచారానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని ఆమెపై విచారణ జరిపి కేసు నమోదు చేయ డం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రాజేష్ మీనా పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్ ఉన్నారు

**మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అరెస్టు...**
నిర్మల్ జిల్లా కేంద్రంగా మహారాష్ట్రకు చెంది న షేక్ రఫీ అలియాస్ షేక్ రఫీ రహీం అనే మోస్ట్ వార్డెడ్ క్రిమినల్ బుధవారం పట్టుకుని అరెస్టు చేసినట్టు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ఇతను కొద్దిరోజులుగా నిర్మల్ జిల్లాలో వివిధ రేషన్ దుకాణాల నుంచి బియ్యాన్ని సేకరించి ధర్మాబాద్‌కు తరలించి అక్కడ బియ్యాన్ని మరపెట్టి రైస్ మిల్లులకు విక్రయిస్తారని తెలిపారు. అక్రమ రేషన్ బియ్యం సరఫరాలు ఈయన అనేకసార్లు కేసులు నమోదయాయని గతంలో నిర్మల్ పట్టణం చెందిన రేషన్ బియ్యం సరఫరాదారులను కిడ్నాప్ చేసి భయ భ్రాంతులకు గురిచేసారని పేర్కొన్నారు. ఈయనపై వివిధ



ప్రాంతాల్లో కేసులు ఉన్నాయని అరెస్టు కాకుండా తప్పించుకొని తిరుగుతున్నారని అయితే ఈ రెండు పోలీసులు పట్టుకొని ఆయన వాహనాలను వాహనాన్ని చేసినట్లు జరిగిందన్నారు. ఎవరికి ఇబ్బంది కలిగిన పోలీస్ శాఖలు సంప్రదించాలని ఎస్పీ ఆమె సూచించారు.



## చెడ్డీ గ్యాంగ్ హల్‌చల్

**రెండిళ్లలో చోరీ - పోలీసులను చూసి పరారీ**

**భయాందోళనలో పట్టణవాసులు**

**మంచిర్యాల, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో చెడ్డీ గ్యాంగ్ దొంగలు బుధవారం తెల్లవారుజామున హల్‌చల్ చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రి రెండుగంటల సమయంలో నస్పూర్‌లోని కలెక్టరేట్ ఏరియాలోని ఓ ఇంట్లో, మంచిర్యాలలోని భగవంతంవాడ ఏరియాలోని గోదావరివాడలో ఇంట్లో చొరబడి అకడ సెల్ ఫోన్, రూ.5 వేలను ఎత్తుకెళ్లారు. అదే ఏరియాలోని మరో ఇంట్లో చోరీకి యత్నిస్తుండగా సమాచారం అందుకున్న పెట్రోలింగ్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. వారిని చూసి దొరకకుండా దొంగలు పారిపోయారు. ఈ దృశ్యాలు సీసీ టీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ వీడియోలు వైరల్ కావడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ విషయంపై మంచిర్యాల పట్టణ సీఐ ప్రమోద్‌రావును వివరణ కోరగా ఈ ఘటన వాస్తవమేనన్నారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలించినప్పటికీ దొంగలు దొరకలేదన్నారు. పట్టణంలో అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. రెండు సెల్‌ఫోన్లు చోరీకి గురైనట్లు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

### గుర్తు తెలియని వాహనం

## ఢీకొని ఒకరి మృతి

**ఉట్నూర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**



కుటుంబ సభ్యులకు ఆరోగ్యం బాగా లేదని హాస్పిటల్ కి వెళ్లి ఇంటికి తిరిగివస్తున్న క్రమంలో వెనుక నుండి గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉట్నూర్ మండలంలోని శంకర్ నాయక్ తండా గ్రామానికి చెందిన జాదవ్ బలిరామ్ మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులకు ఆరోగ్యం బాగా లేదని బైక్ పై హస్నాపూర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యం చేపించి ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యాడు. శంకర్ తండా గ్రామానికి వెళ్లే రోడ్డు రాగానే వెనుక నుండి గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనంను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బలిరామ్ తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనలు మేరకు అక్కడ నుండి ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. రిమ్స్ లో పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్ రిఫర్ చేశారు. హైదరాబాద్‌కి వెళ్తుండగా మార్గమధ్యలో ఆయన మృతి చెందారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## పోక్సో కేసులో జీవిత ఖైదు

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
మైనర్ బాలికను ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి, గర్భవతిని చేసిన కేసులో నిందితుడికి ఫోక్సో కేసు, ఎస్సీ ఎస్టీ కేసు కింద జీవిత కాలం జైలు శిక్ష 70 వేల రూపాయల జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంపీ రమేష్ తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు.

## అపరిచితుడి చెర నుండి తప్పించుకున్న బాలుడు



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
అపరిచితుడి చెరనుంచి 8 సంవత్సరాల బాలుడు తప్పించుకుని తెలియని రైలు ఎక్కి ఆదిలాబాద్‌కు చేరుకున్న ఘటన బుధవారం చోటు చేసుకుంది. సదరు బాలుడిని బాలల సంరక్షణ అధికారులు చేరదీసి వివరాలు సేకరించడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాల మేరకు... హైదరాబాద్ మల్కాజిగిరి బోడుప్పల్ లోని చిలకా నగర్ కు చెందిన భరత్ అనే 8 సంవత్సరాల బాలుడు సికింద్రాబాద్ స్టేషన్లో రైలు ఎక్కి ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం కోసాయి స్టేషన్లో దిగాడు. బాలుడి తండ్రి పేరు చందు, తల్లి పేరు సునీతగా గుర్తించారు. అక్కడ ఆందోళనతో ఏడుస్తూ కూర్చున్న బాలుడిని చూసిన రైల్వే స్టేషన్ సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. తలమడుగు పోలీసులకు, రైల్వే పోలీసులకు బాలుడి గురించి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ చైల్డ్ లైన్ ప్రతినిధులు కోసాయికి వెళ్లి బాలుడిని ఆదిలాబాద్ బాల రక్షక్ భవన్ కు తీసుకువచ్చారు. తనను ఒక అపరిచితుడు మోటార్ సైకిల్ పై కూర్చోబెట్టుకుని ఎక్కడికో తీసుకెళ్ళాడని, అదే సమయంలో తాను తప్పించుకుని రైలు ఎక్కానని బాలుడు చెప్పినట్లు బాలల సంరక్షణ అధికారి పేర్కొన్నారు. కాగా బాలుడి గురించి మల్కాజిగిరి డీసీపీవో సిబ్బందికి సమాచారం ఇచ్చామని పేర్కొన్నారు. ఇందులో ష్యూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ కిల్లారే వినోద్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, పీవోఎస్ఐసీ ఆర్.వినోద్, తదితరులున్నారు.



## నాటుసారా తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
దసరా స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నిర్వహించిన తనిఖీల్లో నాటుసారా తరలిస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. పెండలవాడ గ్రామ శివారులోని పెంగ నది ఒడ్డున నిర్వహించిన దాడుల్లో రూ.30,000 విలువైన సీసాలు తీసుకెళ్తున్న వారిని అరెస్టు చేశారు. నిందితులను పెండలవాడకు చెందిన లాండ్గే రమేష్, టాప్రే వినోద్, పర్రె గజానంద్లుగా గుర్తించారు. మహారాష్ట్ర నుంచి అనుమతి లేకుండా మద్యాన్ని తీసుకెళ్తుండగా అరెస్టు చేశామని ఎక్సైజ్ సీఐ విజేందర్ తెలిపారు.

### అప్పుల బాధతో వ్యవసాయ

## కూలీ బలవన్మరణం

**ఖానాపూర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం గోసంపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ గడ్డం ఎల్లయ్య (45) బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఎల్లయ్య ఉదయం ఇంటి నుండి బయలుదేరి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకడం ప్రారంభించారు. చివరకు గ్రామ శివారులోని కొండేరి రాజేశ్వర్ మామిడి తోటలో చెట్టు కొమ్మకు ఉరి వేసుకున్న స్థితిలో మృతదేహం కనిపించింది. కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం, రెండు నెలల క్రితం ఎల్లయ్యను పాము కాటు వేయడంతో వైద్య ఖర్చులు ఎక్కువయ్యాయి. ఆ ఖర్చుల కారణంగా అప్పులు పెరిగి, వాటిని తీర్చలేక మనస్తాపానికి గురై ఉరి వేసుకున్నాడని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ తెలిపారు.



### బాలుడిని చంపి

## బోనులో చిక్కిన చిరుత



**చంద్రపూర్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా సిందెవాహి తాలూకా గడబోరి గ్రామంలో ఈ నెల 18 రాత్రి ఎనిమిదేళ్ల బాలుడిని హతమార్చిన చిరుతను అటవీ అధికారులు ఎట్టకేలకు పట్టుకున్నారు. బాలుడి మృతిపై ఆగ్రహించిన గ్రామస్థులు.. చిరుతను వెంటనే పట్టుకోవాలని, తమకు రక్షణ కల్పించాలని అటవీ అధికారులతో నిరసన వ్యక్తం చేసిన విషయం విదితమే. దీంతో దాన్ని పట్టుకునేందుకు సీసీ కెమెరాలు అమర్చడంతోపాటు పలుచోట్ల బోన్లు ఏర్పాటు చేసి గస్తీని ముమ్మరం చేశారు. రాత్రి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన బోనులో చిరుత చిక్కుకుంది. ఉదయం దాన్ని చంద్రపూర్‌కు తరలించారు. గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు.

### మద్యం మత్తులో

## కాలువలో పడి మృతి

**ముథోల్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
మద్యం మత్తులో గడ్డెన్న వాగు ప్రాజెక్టు కాలువలో ప్రమాదవశాత్తు పడి బిహారి కూలి మృతి చెందిన సంఘటన లోకేశ్వరం మండలంలో జరిగింది. ఎస్ ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. వినోద్ సహాని (35) అనే బీహార్ రాష్ట్రానికి చెందిన కూలీ రాజేష్ బాబు తండా సమీపంలో గల పిఎన్ఆర్ రైస్ మిల్లులో గత కొంతకాలంగా కూలి పని చేస్తూ జీవిస్తున్నాడు. మంగళవారం రాత్రి అదే రైస్ మిల్లులో పనిచేసే గులాబ్ సహాని అనే వ్యక్తితో పుస్పూర్ గ్రామానికి వెళ్లి మద్యం సేవించి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడని మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### నాటు సారా స్థావరాలపై

## పోలీసుల ఉక్కుపాదం

**దహెగాం, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)**
దహెగాం మండలంలోని మర్రిపల్లి, దేవులగూడ, కల్వడ గ్రామాల్లో దాడులు నిర్వహించి 12 లీటర్ల నాటుసారాయిని, 10కిలోల పటికని స్వాధీన పరచుకుని, మర్రిపల్లి కి చెందిన బాదవత్ రాజేందర్, దరావత్ వందనల కేసులు నమోదు చేసి నాటు సారాయి, గంజాయి, మత్తు పదార్థాల వలన కలిగె దుష్ప్రభావాల గురించి అవగాహన సదస్సు నిర్వహించినట్టు కాగజనగర్ ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. ఈ దాడులలో ఆదిలాబాద్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ అక్బర్ హుస్సేన్, ఎస్సైలు పి.లోభానంద్, ఐ.సురేష్, సిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు.








# తుడుం మోగించిన అడవి బిడ్డలు..!

- ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలగించే పోరు ఆగదనిఇంద్రవెల్లి అమరుల సాక్షిగా ప్రతిన
- ఇంద్రవెల్లిలో కదం తొక్కిన ఆదివాసులు
- ఇంద్రవెల్లి మార్కెట్ యార్డులో భారీ బహిరంగ సభ

**ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)** అడవి బిడ్డలు తుడుం మోగించారు.ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలగించే పోరు ఆగదని ఇంద్రవెల్లి అమరుల సాక్షిగా ప్రతిన బూనారు. బుధవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలో లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలన్న డిమాండ్‌తో ర్యాలీ సభ నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి అమర వీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అమర వీరుల స్తూపానికి నివాళులు అర్పించారు.అంతకముందు సిరికొండ మండలం నుండి ఇంద్రవెల్లి వరకు ఆదివాసీలు ర్యాలీ నిర్వహించారు.అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కోట్నక్ విజయ్ మాట్లాడారు.లంబాడాలు దొడ్డి దారిన ఎస్టీ జాబితాలో చేరారని పేర్కొన్నారు. ఆదివాసీలకు రాజ్యాంగ బద్దంగా అందాల్సిన వాటాను దక్కనీవ్వడం లేదని అన్నారు. చట్ట బద్ధతలేని లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని డిమాండ్ చేశారు.తుడుం దెబ్బ ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ..ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, 1976 అనంతరం లంబాడీలు అప్పటి ప్రభుత్వాలను మోసం చేసి ఎస్టీ జాబితాలో చేరారని తెలిపారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలలో,అటవీ ప్రాంతాల్లో ఆదివాసీలు దశాబ్దాలుగా జీవానాన్ని కొనసాగిస్తున్నారన్నారు. అటవీలోని సహజ వనరులను కాపాడుతున్నది ఆదివాసులేనని అన్నారు.ఆదివాసులు తలుచుకుంటే సహజ సిద్ధమైన వనరులను ఇతరులకు ఇవ్వకుండా అడ్డు పడతామని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ లను ఆదివాసీల కోసం పొందుపరచారన్నారు.రాజ్యాంగ బద్దంగా ఆదివాసీలకు అందాల్సిన వాటా తమకు అందజేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలిగించాలనీ, లేని పక్షంలో రాబోయే ఎన్నికలలో పేసా కమిటీల తీర్మానాలు చేసి రాయి సెంటర్ సార్మేడీలతో చర్చించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావు, జిల్లా అధ్యక్షుడు దాదిరావు, రాష్ట్ర నాయకురాలు పెందూర్ పుష్పారాణి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసులు పెద్దఎత్తున తరలివచ్చారు.






# చంద్రగంట అవతారంలో సరస్వతీ అమ్మవారు

**ముథోల్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)** బాసర పుణ్యక్షేత్రంలో శరదీయ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మూడవ రోజు బుధవారం అమ్మవారు చంద్ర గంట అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. చంద్రఘంటా మాత ఈ రూపం మిక్కిలి కళ్యాణ కారకం. శిరస్సుపై ధరించిన అర్ధచంద్రుడు అర్ధాకృతిలో ఉండటం వల్ల ఆమెకు చంద్ర ఘంటా అని పేరు వచ్చింది. ఈ తల్లిని శరణుజొచ్చిన వారికి ఎల్లప్పుడూ అభయఘంట మోగుతూ ఉంటుంది. జపమాల,ఘంట, బాణం, పదునైన ఖడ్గం, శ్వేత పద్మం, పానపాత్ర, త్రిశూలం, ధనుస్సు, కమలం, గద ధరించి మహాలావణ్య శోభతో ప్రకాశిస్తుంది. భక్తుల కష్టాలను నివారిస్తుందని భక్తుల నమ్మకం. అమ్మవారికి అర్చకులు వేద పండితులు వేద మంత్రోచ్చారణతో పుష్పార్చన చేసి కొబ్బరి అన్నం నైవేద్యంగా సమర్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు ఆలయ అధికారులు చేపట్టారు.

**అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు..**

శ్రీజ్ఞాన సరస్వతి ఆలయంలో శరదీయ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయం తరపున ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి. నిజామాబాద్ సిద్ధార్థ కల నిలయం వారిచే ప్రదర్శించిన భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కూచిపూడి భరతనాట్యం ప్రదర్శించిన కళాకారులను ఆలయం తరఫున అమ్మవారి ప్రసాదాన్ని ప్రశంసా పత్రం అందించి సత్కరించారు.

**బ్యాక్ వాటర్‌తో నిలిచిపోయిన రాక పోకలు**

గోదావరి బ్యాక్ వాటర్‌తో ఆలయం నుండి గోదావరి నదికి వెళ్ళు మార్గం బుధవారం వరదనీటితో మునిగిపోయింది. గోదావరి నది వెళ్లే మార్గం వరద నీటితో మునిగిపోవడంతో భక్తులు పుణ్యాస్నానాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత మూడు రోజులుగా వరద నీరు పెరుగుతుండడంతో గోదావరికి వెళ్లె మార్గంలో వరద నీరు అధికంగా ప్రవహిస్తుంది. భక్తులు,వాహనాలు వెళ్లకుండ పోలీ సులు చర్యలు తీసుకున్నారు. మహారాష్ట్ర భక్తులు వరద నీటి నుండి నడుచుకుంటూ వెళ్లి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. భక్తులు ఉచిత బస్సు ద్వారా గోదావరి నదికి వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు.





విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## కుమ్రం భీం వర్ధంతిని

# విజయవంతం చేయాలి

**జోడేఘాట్‌లో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు**



**జోడేఘాట్, సెప్టెంబర్ 24 (ప్రభాత సమాచారం)** జల్.. జంగల్.. జమీన్ పై హక్కుల కోసం నిజాం ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలిచి సాయుధ పోరాటంలో వీర మరణం పొందిన గోండు వీరుడు కుమ్రం భీం వర్ధంతిని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్,మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పిలుపునిచ్చారు. జోడేఘాట్‌లో అక్టోబర్ 7 న నిర్వహించనున్న కుమ్రం భీం వర్ధంతి ఏర్పాట్లను బుధవారం వారు పరిశీలించారు. వర్ధంతి సభ ఏర్పాట్లు, సభకు వచ్చే ప్రజలకు తాగు నీరు సదుపాయాల ఏర్పాట్లను సమీక్షించారు. కొమ్రం భీం స్మృతి క్షేత్రంలో భీం విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి స్మరించుకొన్నారు.

